11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 26 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా సోమవారం 8 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 26 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, MON 8 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివరి?ంచిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కరా?టకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివరి?ంచారు. శ్రీక ృష?డు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అద ృష్టమని పేర్కొన్నారు. బ ృహత్ గీతోత్సవం శుభ సందరరేగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందరరేగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీక ృష?డు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ క ృష?, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.



## సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు.. కాకాని గోవర్ధన్ రెడ్డిపై కేసు

- సోమిరెడ్డిపై పరుష వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు
- నకిలీ మద్యం కేసుకు సంబంధించిన కీలక ఫైళ్లు మాయం
- 2014 నాటి కేసు దర్యాప్తు నీరుగార్చేందుకే ఈ చర్యలని అనుమానాలు

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాని గోవర్ధన్ రెడ్డికి మరో ఎదురుదెబ్బ తగిలింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఉద్దేశించి పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఆయనపై వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. చవటపాలెం సొసైటీ ఛైర్మన్ రావూరు రాధాక ృష? నాయుడు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉంటే..

వివరాలు 2లో..

## మా పేరుతో మోసాలు... ఆ ప్రకటనలు నమ్మవద్దు

## మైత్రీ మూవీ మేకర్స్



- ఫేక్ క్యాస్టింగ్ కాల్స్‌పై హెచ్చరించిన మైత్రీ మూవీ మేకర్స్
- తమ అధికారిక హ్యాండిల్ ద్వారానే ప్రకటనలు ఇస్తామని స్పష్టం
- నిర్మాత నవీన్ యెర్నేని పేరిట నడుస్తున్న నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా
- మోసపూరిత ప్రొఫైల్స్‌ను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి
- అలాంటి ఖాతాలను రిపోర్ట్ చేయాలని సూచన

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల దుర్మరణం




- హైదరాబాద్ లాలాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం
- అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు, ఆసుపత్రిలో చికిత్స
- టిఫిన్ కోసం వెళ్తుండగా తెల్లవారుజామున ఘటన

**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ నగరంలో తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాలాగూడ పోలీస్ స్టేష న్ పరిధిలోని లాలాపేటలో అతివేగంగా దూసుకొ చ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ దురెటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మ ృతి చెందగా,

వివరాలు 2లో..

## డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే గుణపాఠం నేర్పిద్దాం

- హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నాయన్న విజయసాయిరెడ్డి
- డబ్బు ఆశ చూపి మతమార్పిడులకు పాల్పడుతున్నారని ఆరోపణ
- గత రెండు దశాబ్దాల మార్పిడులపై విచారణకు డిమాండ్
- ధర్మం కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాలని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నాయని, వాటిని సహించేది లేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డబ్బు ఆశ చూపించి మతమార్పిడులకు పాల్పడే వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపుని చ్చారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన

వివరాలు 2లో..

## డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం

- ఇటీవలి అంతరాయాల తర్వాత గాడిన పడుతున్న ఇండిగో సేవలు
- 75 శాతానికి చేరిన విమానాల సమయపాలన
- 1,650కి పైగా విమానాలు నడపనున్నట్లు వెల్లడి
- డిసెంబర్ 10 నాటికి కార్యకలాపాలు పూర్తి సాధారణ స్థితికి
- ప్రయాణికులకు క్షమాపణలు చెప్పిన సంస్థ




**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల భారీ అంతరాయాలతో ప్రయాణికుల ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. తన కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకొస్తోంది. తమ సేవల్లో స్థిరమైన, బలమైన మెరుగుదల కనిపిస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యకలాపాలను పునరుద్ధరించే పనుల్లో వేగం

వివరాలు 2లో..

## జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు




- తనపై మాజీ సీఎం జగన్ అనవసర దుష్ప్రచారం చేస్తున్నారని వేమిరెడ్డి ఆవేదన
- ఓ వ్యక్తికి ఇచ్చిన రూ.50 వేల సాయాన్ని వక్రీకరిస్తున్నారని ఆరోపణ
- జగన్ తన వ్యాఖ్యలపై దేవుడి ముందు ప్రమాణం చేయాలని సవాల్
- సేవాభావంతో చేసిన పనికి నిందలు మోయాల్సి వస్తోందని భావోద్వేగం

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ తనపై అనవసర దుష్ప్రచారం చేస్తున్నారంటూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సేవాభావంతో ఓ వ్యక్తికి అందించిన రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని జగన్ వక్రీకరించి మాట్లాడటం

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ కు 'అభినవ కృష? దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

- ఉడుపి పుట్టిగే మఠంలో పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష? దేవరాయ' బిరుదు
- పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే 21 స్థానాల్లో పోటీ చేశానన్న పవన్
- భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శి అని వ్యాఖ్య
- ధర్మ స్థాపనకే తన రాజకీయ ప్రస్థానమని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు 'అభినవ క ృష? దేవరాయ' అనే బిరుదును ప్రదానం చేశారు. కరా?టకలోని ఉడుపి పర్యాయ పుట్టిగే శ్రీక ృష? మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బ ృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ

వివరాలు 2లో..

## కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల... ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!





- కడప నగర మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ
- ఈ నెల 11న ప్రత్యేక సమావేశంలో కొత్త మేయర్ ఎన్నిక
- అవినీతి ఆరోపణలతో మాజీ మేయర్ సురేష్ బాబు తొలగింపు
- ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో మాజీ మేయర్ పిటిషన్

కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ ప్రకారం, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరగనుంది.

వివరాలు 2లో..

## స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ... ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ
- శాసనసభలో తీవ్రమైన లోపాలున్నాయని ఆరోపణ
- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటులో జాప్యంపై తీవ్ర ఆగ్రహం
- సభా కమిటీలు, డిప్యూటీ స్పీకర్ నియామకాలు చేపట్టలేదని విమర్శ
- తక్షణమే 8 అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ‘అమరావతి’పై అదే డౌట్... !

ఏపీ రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత మళ్లీ అదే సందేహాన్ని మిగిల్చారు. సుదీర్ఘంగా మీడియాతో మాట్లాడిన జగన్ రాజధాని విషయానికి వచ్చేసరికి తమ స్టాండ్ ఏమిటో చెప్పకపోవడం అదేవిధంగా గతంలో తాను చేసిన మూడు రాజధానుల ప్రకటన విషయాన్ని ప్రస్తావించకపోవడం విశేషం. నిజానికి ఒక ఓటమి తర్వాత తప్పులు సరిచేసుకుంటూ రాజకీయ పార్టీలు, నాయకులు ముందుకు సాగుతారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు. ప్రజల నాడిని పట్టుకుని దానికి అనుగుణంగా అడుగులు వేస్తారు. ఈ విషయంలో ఇతర పార్టీలు ఎలా ఉన్నప్పటికీ వైసీపీలో మాత్రం ఆ తరహా మార్పులు కనిపించడం లేదనేది ప్రధాన విమర్శ. తాను పట్టుకున్న కుందేలుకు మూడు కాళ్ళే అన్నట్టుగా జగన్ వ్యవహరిస్తున్నారు అన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఉన్న చర్చ. తాజాగా గురువారం రెండున్నర గంటల పాటు మీడియాతో మాట్లాడిన జగన్ అమరావతి రాజధాని విషయంలో అదనపు భూసేకరణను తప్పుపట్టారు. చంద్రబాబు ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించారు మొదటి విడత తీసుకున్న భూములకే న్యాయం చేయలేదని ఇప్పుడు రెండో విడతలో భూములు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అయితే అసలు అమరావతి విషయంలో వైసిపి ఎలాంటి నిర్ణయంతో ఉంది వచ్చే ఎన్నికల్లో తాము కోరుకున్నట్టుగా ప్రజలు గెలిపిస్తే అమరావతి విషయంలో ఎటువంటి పంథాలు అనుసరిస్తారు? అనే విషయాన్ని ముందు తేల్చాల్సిన అవసరం వైసీపీకి ఎంతో ఉంది. గత ఎన్నికల సమయంలో వైసీపీని తీవ్రంగా దెబ్బ కొట్టిన అమరావతి వ్యవహారం.. భవిష్యత్తులో ఆ పార్టీని పట్టి పీడిస్తుంది అన్నది వాస్తవం. ఈ విషయాన్ని వదిలేసి లేనిపోని విమర్శలను రైతులని రెచ్చగొట్టేలాగా ఆయన వ్యాఖ్యానించడానికి పరిశీలకులు తప్పుపడుతున్నారు. ముందు అమరావతి విషయంలో వైసిపి స్టాండ్ ఏంటి అనేది చెప్పి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విమర్శిస్తే ఎవరైనా అర్థం చేసుకుంటారని లేకపోతే జగన్ విషయంలో గతంలో ఉన్న అభిప్రాయమే మరింత బలపడుతుంది అన్నది పరిశీలకులు చెబుతున్నా మాట. మరి ఏం చేస్తారనేది చూడాలి.

# మా పేరుతో మోసాలు...ఆ ప్రకటనలు నమ్మవద్దు

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ సంస్థ పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసింది. కొందరు వ్యక్తులు, ఏజెన్సీలు తమ సినిమాలలో అవకాశాలు ఇప్పిస్తామంటూ నకిలీ క్యాస్టింగ్ కాల్స్ నిర్వహిస్తున్నారని, వాటిని నమ్మవద్దని స్పష్టం చేసింది. తమ సంస్థకు సంబంధించిన ఏ ప్రకటన అయినా తమ అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా మాత్రమే వెలువడుతుందని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో తమ నిర్మాతలలో ఒకరైన నవీన్ యెర్నేని పేరు మీద ఒక నకిలీ ఇన్‌స్టాగ్రామ్

ఖాతా తమ ద ృష్టికి వచ్చిందని మైత్రీ మూవీ మేకర్స్ యాజమాన్యం పేర్కొంది. అది పూర్తిగా ఫేక్ అకౌంట్ అని, దానిని ఎవరూ అనుసరించవద్దని కోరింది. ఇలాంటి మోసపూరిత ప్రలోభాలకు గురికావద్దని, డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆసక్తి ఉన్న నటీనటులకు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఎవరైనా మైత్రీ మూవీ మేకర్స్ పేరుతో సంప్రదించినా లేదా సోషల్ మీడియాలో అనుమానాస్పద ప్రొఫైల్స్ కనిపించినా, వాటిని వెంటనే రిపోర్ట్ చేయాలని సూచించింది. అధికారిక సమాచారం కోసం కేవలం తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను మాత్రమే అనుసరించాలని స్పష్టం చేసింది

# డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

పెంచామని, పరిస్థితిని చక్కదిద్దుతున్నామని పేర్కొంది. శనివారం సుమారు 1,500 విమానాలు నడపగా, ఆదివారం ఆ సంఖ్యను 1,650కి పైగా పెంచినట్లు ఇండిగో వెల్లడించింది. కేవలం 30 శాతంగా ఉన్న విమానాల సమయపాలన (%ఝా%) ఒక్కరోజులోనే 75 శాతానికి మెరుగుపడిందని వివరించింది. గత రెండు రోజులుగా తమ నెట్‌వర్క్‌ను స్థిరీకరించేందుకు పలు కీలక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. విమానాల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు ముందుగానే అందిస్తున్నామని, దీనివల్ల వారి ఇబ్బందులు తగ్గుతున్నాయని పేర్కొంది. రిఫండ్‌లు, బ్యాగేజీ సంబంధిత ప్రక్రియలు కూడా పూర్తి సామర్థ్యంతో సజావుగా సాగుతున్నాయని స్పష్టం చేసింది. తొలుత అంచనా వేసిన దానికంటే ముందుగానే, అంటే డిసెంబర్ 10 నాటికే కార్యకలాపాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేసింది. అయినప్పటికీ, ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు తమ వెబ్‌సైట్‌లో ఫ్లైట్ స్టేటస్‌ను సరిచూసుకోవాలని సూచించింది. గత కొన్ని రోజులుగా కలిగిన అసౌకర్యానికి మరోసారి క్షమాపణలు చెబుతూ.. ప్రయాణికుల సహనానికి, ఉద్యోగుల క ృషికి క ృతజ్ఞతలు తెలిపింది. పూర్తి సాధారణ స్థితికి వేగంగా చేరుకునేందుకు అధికారులతో కలిసి పనిచేస్తున్నామని ఇండిగో ప్రతినిధి వివరించారు.

# సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు.. కాకాని గోవర్ధన్ రెడ్డిపై కేసు

- మొదటి పేజి తరువాయి

కాకాని గోవర్ధన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న నకిలీ మద్యం కేసుకు సంబంధించిన కీలక ఫైళ్లు కూడా మాయమవడం కలకలం రేపుతోంది. 2014 ఎన్నికల సమయంలో గోవా నుంచి నకిలీ మద్యం తెప్పించి, లేబుళ్లు మార్చి ఓటర్లకు పంపిణీ చేశారని వీరిపై ఆరోపణలు ఉన్నాయి. ఆనాడు ఈ నకిలీ మద్యం తాగి పలువురు మరణించగా, వందలాది మంది అనారోగ్యానికి గురయ్యారు. ఈ కేసుకు సంబంధించి కొన్ని ముఖ్యమైన ఫైళ్లు 2018లోనే అద ృశ్యమైనట్లు విజయవాడ ప్రత్యేక కోర్టు గుర్తించి, కేసును సీఐడీకి అప్పగించింది. కేసును నీరుగార్చేందుకే కీలక ఫైళ్లను ఉద్దేశపూర్వకంగా మాయం చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పవన్ కల్యాణ్ కు ‘అభినవ కృష? దేవరాయ’ బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

- మొదటి పేజి తరువాయి

ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు. భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర?యంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు. మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉదాహరించారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు. ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు ‘వసుధైక కుటుంబం’ అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే గుణపాఠం నేర్పిద్దాం

- మొదటి పేజి తరువాయి

మతమార్పిడులపై ప్రభుత్వం ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రలోభాలకు గురిచేసి మతాలను మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. “డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే, అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పిద్దాం” అని ఆయన స్పష్టం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం హిందూ సమాజంలోని అన్ని వర్గాలు ఏకం కావాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఐక్యతే భారతదేశానికి అసలైన రక్ష అని, అదే శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.

# హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నలుగురు స్నేహితులు కీసర నుంచి తార్నాకకు టిఫిన్ చేసేందుకు కారులో బయలుదేరారు. ఉదయం సుమారు 6 గంటల సమయంలో లాలాపేట వద్దకు రాగానే, కారు అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో మల్కాజ్‌గిరికి చెందిన హర్షిత్ రెడ్డి (22), చెంగిచర్లకు చెందిన శివమణి (23) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన మరో ఇద్దరిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పోలీసులు కారును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల... ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!

- మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు పాల్గొని నూతన మేయర్‌ను ఎన్నుకుంటారు. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేత, నాటి మేయర్ వి. సురేష్ బాబును పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు. **ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలల్లో ముగియనుండటంతో, నగర అభివ ృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి మేయర్‌ను ఎన్నుకోవడం**

**అనివార్యంగా మారింది. ఇదిలా ఉండగా, తనను పదవి నుంచి తొలగించడాన్ని, ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై ఈ నెల 9న విచారణ జరగనుంది. కోర్టు తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.**

# జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు

- మొదటి పేజి తరువాయి

తనను ఎంతగానో బాధించిందని అన్నారు. కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వేమిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “జగన్ నాపై అనవసరంగా కామెంట్స్ చేశారు. తానేంటో ఆయన ఆత్మకే వదిలేస్తున్నా. వైవీ సుబ్బారెడ్డి వద్ద పనిచేసే అప్పన్న అనే వ్యక్తికి నేను సహాయం చేశాను. ఈ విషయం అందరికీ తెలుసు. ఆయన మాట్లాడేది సత్యమో కాదో దేవుడి ఎదుట ప్రమాణం చేయాలి” అని సవాల్ విసిరారు. ప్రజల మధ్య తన గురించి తప్పుడు అభిప్రాయాలు స ృష్టించేందుకే జగన్ ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు.

తాను ప్రతి నెలా ఎంతో మందికి సహాయం చేస్తుంటానని, సాయం కోసం వచ్చిన వారిని ఎప్పుడూ కాదనలేదని వేమిరెడ్డి స్పష్టం చేశారు. “సేవ చేయడం కూడా ఒక్కోసారి తప్పయిపోతోంది. నిందలు మోయాల్సి వస్తోంది. మనం చేసే మంచేంటో ఆ దేవుడికే తెలుసు. జగన్ మాటలు బాధ కలిగించాయి కాబట్టే ఇప్పుడు ఈ విషయం చెబుతున్నా” అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

# ఈ-పాన్ కార్డు పేరిట మోసాలు... ఫ్యాక్ట్ చెక్ ఇదిగో!

e-PAN%డౌన్‌లోడ్ పేరిట వస్తున్న నకిలీ ఈ-మెయిల్స్‌పై హెచ్చరిక

**పౌరులను అప్రమత్తం చేసిన ఆదాయ పన్ను శాఖ**

**వ్యక్తిగత, ఆర్థిక వివరాలను తాము అడగబోమని స్పష్టీకరణ**

**అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచన**

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఈ-మెయిల్ ఐడీల జారీ**

ఈ-పాన్ కార్డు ) డౌన్‌లోడ్ చేసుకోమంటూ వస్తున్న నకిలీ ఈ-మెయిల్స్ పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని ఆదాయ పన్ను శాఖ (Income Tax Department) హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత మెయిల్స్‌ను నమ్మవద్దని, వాటికి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సహకారంతో ఆదివారం ఒక ఫ్యాక్ట్-చెక్ హెచ్చరికను జారీ చేసింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో పంపే ఈ-మెయిల్స్‌లో ఎప్పుడూ వ్యక్తిగత వివరాలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు లేదా క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతాల వంటి ఆర్థిక సమాచారాన్ని అడగబోమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు పంపే “%వ-ూూచీ% కార్డు డౌన్‌లోడ్‌కు దశలవారీ సూచనలు” అనే నమూనా ఈ-మెయిల్ స్క్రీన్‌షాట్‌ను కూడా పీఐబీ విడుదల చేసింది. అనుమానాస్పద ఈ-మెయిల్స్ వస్తే వాటిని తెరవొద్దని, వాటిలోని అటాచ్‌మెంట్లను క్లిక్ చేయవద్దని శాఖ సూచించింది. ఆ అటాచ్‌మెంట్లలో కంప్యూటర్‌ను పాడుచేసే ప్రమాదకరమైన మాల్‌వేర్ ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ పొరపాటున లింక్‌పై క్లిక్ చేసినా, ఎలాంటి రహస్య సమాచారాన్ని నమోదు చేయవద్దని హెచ్చరించింది. అలాంటి ఫిషింగ్ ఈ-మెయిల్స్ వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారులను కోరింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో మెయిల్ వస్తే, ఆ వివరాలను webmanager@incometax.gov.in కు... ఇతర సంస్థల పేరుతో వస్తే incident@cert-in.org.in కు ఫార్వార్డ్ చేయాలని తెలిపింది. ఫిర్యాదు చేసిన తర్వాత ఆ మెయిల్‌ను డిలీట్ చేయాలని సూచించింది. అలాగే, తమ కంప్యూటర్లలో యాంటీ-వైరస్, యాంటీ-స్పైవేర్ సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని సలహా ఇచ్చింది.


# స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ... ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

- మొదటి పేజి తరువాయి

తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర?యం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. “ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్” అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర?యం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి | నెల్లూరు | చిత్తూరు

# ఆ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు మారాలి



### చంద్రబాబు హెచ్చరిక..!!

అమరావతి పెన్ పవర్ డిసెంబర్ 6.ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష నిర్వహించిన చంద్రబాబు..!ఆర్ఎస్ఎస్ తరహాలో క్యాడర్‌ను సిద్ధం చేసుకోవాలని పిలుపు..!!విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారంతెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలలో మెజారిటీ సభ్యుల పనితీరు మెరుగుపడిందని, అయితే మరో 37 మంది పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమీక్షలు, వన్ టూ వన్ భేటీల ద్వారా చాలామంది పనితీరులో మార్పు వచ్చిందని సంత ృప్తి వ్యక్తం చేశారు.ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై నాలుగైదు మార్గాల్లో కచ్చితమైన సర్వే నివేదికలను తెప్పించుకుంటున్నట్లు చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నివేదికల ఆధారంగానే పనితీరును అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా భక్త కనకదాస జయంతి

### వెయ్యి మందికి పైగా మహిళలు కలశాలతో పాలాభిషేకం
### జయంతోత్సవాలకు హాజరైన రాష్ట్ర మంత్రి సవిత, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 7,నియోజకవర్గ పరిధిలోని వి.కోట మండల కేంద్రంలో భక్త కనకదాస జయంతోత్సవాలను కురబలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నియోజకవర్గ నలుమూలల నుంచి విచ్చేసిన వెయ్యి మందికి పైగా మహిళలు కలశాలతో ఎగువ చెక్పోస్ట్ నుంచి అంబేద్కర్ కూడలి వర కూ ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి సవిత పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి,కోలార్ ఎమ్మెల్యే వర్తుర్ ప్రకాష్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు. అంబేద్కర్ కూడలి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న కనకదాస విగ్రహానికి ప్రముఖులచే పాలాభిషేకం నిర్వహించారు. సాంప్రదాయ,నృత్యాలతో దేవరెద్దును ర్యాలీ ముందు ప్రదర్శనంగా తీసుకువచ్చి కురబలు వారి సాంప్రదాయ నృ త్యాలతో అలరించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల మై దానంలో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు .వెనుకబడిన వర్గాలను అక్కున చేర్చుకుని వారికి రాజకీయ మరియు విద్య రంగంలో ప్రవేశం కల్పించిన ఘనత దివంగత నందమూరి తారక రామారావు గారిదే అన్నారు. బీసీలను అక్కున చేర్చుకుని వారికి అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీదే నన్నారు.భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకునే అవకాశం అధికారికంగా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే చెందిందని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భక్త కనకదాస చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆమె పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కురభ కార్పొరేషన్ డైరెక్టరులు సుబ్ర హ్మణ్యం గౌడ,ఏ.ఎం.రంగనాథ్, మండల కురబ సంఘ అధ్యక్షులు ఎం.సి. కృష్ణప్ప,బైరెడ్డిపల్లి అధ్యక్షులు గౌరప్ప, ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాంబా బు,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ, మండల తెలుగు యువత అధ్య క్షులు ధీరజ్,జిల్లా కార్యదర్శి శబరీష్,పిఎసిఎస్ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, నారాయణస్వామి, కురభ సంఘం నాయకులు విశ్వనాథ్, బలరాం, ఉమాపతి, బాలకృష్ణమూర్తి, జయరామే గౌడ, నియో జకవర్గ పరిధి లోని అయిదు మండలాల నుంచి పెద్ద ఎత్తున కులస్తులు పాల్గొన్నారు.



# వన్నీకుల క్షత్రియ సంఘం ఆత్మీయ సమావేశం



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్ 7 :పట్టణంలోని పొన్నాలమ్మ గుడి ఆవరణంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సంబంధించిన అందుబాటులో ఉన్న వన్ని కుల క్షత్రియ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ఏ విధంగా వన్నె రెడ్డి సోదరులకు రాజకీయంగా ఏ విధంగా ప్రాధాన్యత ఇచ్చారో అంశాలపై చర్చించుకోవడం అదేవిధంగా గతంలో ఎన్నికల ముందు ఆనాటి ప్రతిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేసినటువంటి వన్నిరెడ్డి కులంలో ఉన్నటువంటి నాయకులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పుడు పార్టీ అధినేతగా కొన్ని హామీలను అదేవిధంగా యువ గళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ బాబు బండారుపల్లి వెంకటాపురం మధ్య వన్నెకుల క్షత్రియ సోదరులతో ఆత్మీయ కలయికని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని వారికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్సీగా నామినేటెడ్ చైర్మన్గా స్థానికంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా గాని లేదా తుడా చైర్మన్ గాని ఆ రెండింటిలో ఏదో ఒక చైర్మన్ ని అవకాశమిస్తానని వాటి పాలకవర్గం లో సభ్యులుగా అవకాశం కల్పిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది అదే విధంగా ఆ కులాన్ని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఎంబీసీ గా ఆ కులాన్ని చేర్చే బాధ్యతను కూడా తీసుకుంటామని చెప్పడం జరిగింది ఆ విధంగా వారు మరొక్కసారి పునరాలోచన చేసి వన్నెకుల క్షత్రియులకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం,శాసనసభ్యులు ఉన్నటువంటి బొజ్జల సుధీర్ రెడ్డి అప్పుడు ఇన్చార్జి హోదాలో వన్నెకుల క్షత్రియలతో వారి స్వగ్రామంలో ప్రత్యేకంగా బ్రేక్ ఫాస్ట్ విత్ వన్నెకుల క్షత్రియులు అనే కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమై వారు కూడా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని మీ జనాభా దామాషా ప్రకారం అవకాశాలు ఇస్తామని, లోకేష్ గారు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయిస్తామని, నన్ను బలపరచమని పార్టీని బలోపేతం చేయమని వారు కోరి వన్ని క్షత్రియులకు హామీ ఇవ్వడం జరిగింది. వారిచ్చిన హామీలు అమలు పరస్తారని ఆశాభవాన్నివ్యక్తం చేసారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ప్రత్యేకంగా వన్ని కుల క్షత్రియ సోదరులు సమావేశమై వారికి విజ్ఞప్తి చేస్తూ హామీలు అమలు చేస్తారని ఆశా భావాన్ని వ్యక్తం చేయడమైనది. మరి ఓకటిన్నర సంవత్సరకాలంలో ఎలాంటి రాజకీయంగా ప్రాధాన్యత కలిగినటువంటి అవకాశాలు రాలేదని ఆవేదన ఈ ఆత్మీయ సమావేశంలో నాయకులు వ్యక్తపరిచారు. అదేవిధంగా కమ్యూనిటీ భవనానికి రెండెకరాల స్థలాన్ని అందుకు నిధులను ప్రభుత్వం ద్వారా ఇప్పించాల్సిందిగా అదేవిధంగా రాజకీయంగా ఈ సామాజిక వర్గానికి ఏవైతే హామీలను ఇచ్చారో వాటన్నింటిని ప్రతిపక్షములో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు, స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నామని వాటన్నింటిపై ఈ సమావేశంలో చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి,రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి,పార్టీ నాయకులు పేట బాలాజీ రెడ్డి, దొరై రాజురెడ్డి,ముని రెడ్డి,సోయిండి.ఈశ్వర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మురళి,గంగిరెడ్డి, నాగరాజా,మస్తాన్ రెడ్డి,శివారెడ్డి, మునయ్య,మునిసుబ్బారెడ్డి,ఆనంద్ రెడ్డి, పురుషోత్తం,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## మూతపడిన మరుగుదొడ్లు, పట్టించుకోని అధికారులు



శ్రీ కాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్ 7 :ఏరియా హాస్పిటల్‌కు వచ్చి రోగులకు మరియు ఆ ప్రాంతంలో వెళ్ళి వారి సౌకర్యార్థం మరుగుదొడ్లు ఎర్పాటు గురించిశ్రీకాళరహస్సి ఏరియా హాస్పిటల్ సమీపంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా హాస్పిటల్‌కు వచ్చు రోగులు, వారి సహాయకులు మరియు ఆ మార్గం గుండా వెళ్ళు పాదచా రులకు, వాహన చోదకులకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించగలరు. గతంలో హాస్పిటల్ ముందు మరుగుదొడ్ల కొరకు భవనమును నిర్మించియున్నారు.కానీ ఎందువల్లనో అది నిరుపయోగంగా కనిఎస్తోంది. దానిని ఎందుకు అధికారులు వినియోగంలోనికి తీసు కురావడం లేదో తెలియడం లేదు. సదరు రోడ్డు మార్గంలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం వలన ఈమార్దంలో వున్న రోద్దుకు ఇరువైపులా అనేకమంది బహిరంగ మల,మూత్ర విసర్జన చేస్తూ పర్యావరణాన్ని,పరిసర ప్రాంతాలను దుర్గంధంగా తయారు చేస్తున్నారు.కావున కమీషనర్ సదరు భవనమును పరిశీలించి, వెంటనే మరమ్మత్తులు చేసి అందరికి అందుబాటులోకి తీసుకు రాగలరని కోరడమైనది.

## రంగినేని చెంచయ్య నాయుడు పల్ల శ్రీనివాస్ యాదవ్ తో మర్యాదపూర్వక భేటీ



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్, 7 :మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసారు.సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి-అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేసి, రాష్ట్రా అధ్యక్షులను దుశాల్వాతో సన్మానించారు. అలాగే, ఏఎంసీ మార్కెట్ చైర్మన్‌గా నియమించినందుకు నాయకత్వానికి క ృతజ్ఞతలు తెలిపారు.ఈ శ్రీనివాస్ యాదవ్ రంగినేని చెంచయ్య నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.

## 20 మంది విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్



ఓజిలి, పెన్ పవర్, డిసెంబర్ 7ఏడవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులను డ్రిప్ పైపుతో ఓ ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓజిలి మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒక విద్యార్థి చేసిన పొరపాటుకు కోపోద్రికుడైన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ డ్రిప్ పైపుతో 20 మంది విద్యార్థులను చితకబాదాడు. దీనితో విద్యార్థులకు దేహమంతా గాయాలయ్యాయి. ఆదివారం విద్యార్థులను చూసేందుకు వచ్చిన వారి తల్లిదండ్రులకు విషయం తెలియడంతో పాఠశాల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఓజిలి పోలీస్ స్టేషన్లో ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ పై ఫిర్యాదు చేశారు. ఆమెర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఓజిలి ఎస్సై తెలిపారు.

### రైతు సమస్యలపై మాట్లాడిన చెంచయ్య నాయుడు

# ఏఎంసీ చైర్మన్‌ల రాష్ట్ర ఆత్మీయ సమావేశం

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 7 :విజయవాడలోని ఆర్.ఆర్. ఆర్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల చైర్మన్‌లు హాజరైన ఈ సమావేశంలో తాజా వ్యవసాయ విధానాలు, మార్కెట్ అభివృద్ధి మార్గదర్శకాలు, రైతుల సంక్షేమానికి తీసుకోవాల్సినచర్యలపై చర్చిం చారశ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు గారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై వేదికపై ప్రసంగించారు.రైతుల సమస్యలు, మార్కెట్ ఆధునీకరణ, పారదర్శక సేవల ప్రాముఖ్యతలను ఆయన ప్రసంగంలో వివరిం చారు.తరువాత జరిగిన ఏఎంసీ చైర్మన్‌ల సన్మాన సభలో చెంచయ్య నాయుడు గారు కూడా పాల్గొని ఇతర చైర్మన్‌లతో స్నేహపూర్వకంగా సందడి చేశారు.




# ఆస్తులు రక్షణకే సైబర్ సెక్యూరిటీ




పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 7,ప్రజల ఆస్తులు రక్షణకే సైబర్ సెక్యూరిటీ చాలా ముఖ్యమని మదర్ థెరిసా కళాశాల కళాశాలకు చెందిన ఎన్. ఎస్.ఎస్.వాలంటీర్లు అన్నారు.ఆదివారంమదర్ థెరెసా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. క్యాంపు ఆధ్వర్యంలోస్పెషల్ క్యాంపు ఏడు రోజులలో భాగంగా, ఐదవ రోజు ప్రారంభమైంది.ఈ సందర్భంగా మేలుమాయి గ్రామస్థులకు సైబర్ సెక్యూరిటీ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అందుకు సంబంధించిన నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అలాగే. పరిసర ప్రాంతంలో దాదాపుగా వివిధ రకాల మొక్కలు వందకు పైగా నాటారు ప్రోగ్రాంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు,కళాశాల కరెస్పాండెంట్ రవీంద్ర బాబు,చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ దేవేంద్ర రెడ్డి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నేత శ్యామలను మర్యాదపూర్వకంగా కలిసిన.... మండల కన్వీనర్...చింతం రెడ్డి సుబ్బారెడ్డి.



సీతారాంపురం పెన్ పవర్బిడిసెంబర్ 06:సీతారాంపురం మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి బెంగళూరులో ఆదివారం జరిగిన రెడ్డి మిత్రుల ఆత్మీయ, సమావేశంలో పాల్గొని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆత్మీయ సమావేశం అనంతరం సీతారాంపురం మండలం లో గల పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయ పరిణామాలపై మరియు మండలంలో గల సమస్యలపై చర్చించారు. అనంతరం తమ వంతు కృషి చేస్తానని శ్యామలారెడ్డి భరోసా ఇచ్చారు.

## బాక్స్‌లో ఆడేద్దాం.. బంతిని బాదేద్దాం



తిరుపతి: ఒకప్పుడు ఆదివారం వచ్చిందంటే చాలు.. బ్యాటు, బంతి పట్టుకుని వీధి చివరో, ఖాళీ స్థలంలోనో, స్కూల్ గ్రౌండ్‌లోనో వాలిపోయేవాళ్లు. నాలుగు రాళ్లు వికెట్లుగా పెట్టి, టెన్నిస్ బంతితో గల్లీ క్రికెట్ ఆడేవాళ్లు. కానీ ఇప్పుడు సీన్ మారింది. ఖాళీ స్థలాలు కనుమరుగయ్యాయి. ట్రాఫిక్ సమస్య పెరిగింది. అయినా క్రికెట్ మీద ప్రేమ మాత్రం తగ్గలేదు. తిరుపతి యువత 'గల్లీ'ని వదిలి 'బాక్స్'లో బంతిని బాదేస్తోంది. ఆధ్యాత్మిక నగరంలో ఇప్పుడు 'బాక్స్ క్రికెట్', 'రూఫ్ టాప్ క్రికెట్', 'ఇండోర్ టర్ఫ్'లదే హవా తిరుపతి నగరంలో ఇలాంటి వేదికలు 25 వరకు ఉన్నాయి ప్రస్తుతం తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాలైన రేణిగుంట రోడ్, కరకంబాడి రోడ్, ఎం.ఆర్.పల్లి, ఎయిర్ బైపాస్, చంద్రగిరి రోడ్ ప్రాంతాల్లో క్రికెట్ కోర్టులు ఏర్పాటయ్యాయి క్రికెట్ మాత్రమే కాకుండా కోచింగ్ కూడా ఇస్తుండటం విశేషం వీటిని ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ ఆడేందుకు అనువుగా తీర్చిదిద్దుతున్నారుఆకర్షిస్తున్న సౌకంగతంలో ఎండలో చెమటలు కక్కుతూ ఆడే పరిస్థితి నుంచి, ఇప్పుడు కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో ఆడేలా ఈ టర్ఫ్‌లు ఉన్నాయిరూఫ్ టాప్: ఎండ వచ్చినా, వాన వచ్చినా ఆడుకోవచ్చు.పవర్ ప్లే కూడా అందుబాటులో ఉందిసేఫ్టీ నెట్స్: బంతి బయటకు వెళ్లకుండా చుట్టూ, పైన నెట్స్ ఉంటాయిఫ్లోరింగ్: సింథటిక్ గ్రాస్, ఆస్ట్రోటర్ఫ్ మ్యాట్స్ ఉండటం వల్ల గాయాలయ్యే అవకాశం తక్కువలైటింగ్: డే, నైట్ మ్యాచ్‌లు ఆడేందుకు వీలుగా హై-వోల్టేజ్ ఎల్.ఈ.డి ఫ్లడ్ లైట్లుఅదనపు హంగులు: ప్లేయర్లు కూర్చోవడానికి డగౌట్స్, పార్కింగ్, ఫ్రీ వైఫై, మంచి నీరు, మరుగుదొడ్లు సదుపాయాలుజేబుకు చిల్లు పడకుండానే.. సాధారణంగా గంటల చొప్పున స్లాట్లను బుక్ చేసుకుంటున్నారు. స్నేహితులంతా కలిసి తలా ఇంతని వేసుకుంటే తక్కువ ఖర్చుతోనే వినోదం దొరుకుతోంది.

## ఆవులు లేనివారికి గోకులం షెడ్లా..?



చిత్తూరు జడ్పీ, : ఆవులు లేని వారికి గోకులం షెడ్లు ఇస్తారు.. ఉన్నవారికి లేవని చెబుతారు.. ఇదేమని అడిగితే రాజకీయ పార్టీల ముసుగువేస్తారు.. పుంగనూరు, పులిచెర్ల మండలాల్లో ఉపాధి పనుల తనిఖీకి వచ్చిన అధికారుల బ ృందం క్షేత్రస్థా యికి వెళ్లకుండా.. పనిచేసే వారినే తనిఖీ చేసి నివేదిక పంపాలని చెప్పి వెళ్లిపోయారు. ఇలానే తనిఖీ చేసేదని తీవ్రస్థాయిలో జడ్పీటీసీ సభ్యులు ధ్వజమెత్తారు. స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో ఛైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం జరిగిం రామసముద్రం, వడమాలపేట జడ్పీటీసీ సభ్యులు రామచంద్రారెడ్డి, మురళీధర్‌రెడ్డి, గుడుపల్లె ఎంపీపీ వరలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన నాడు-నేడు పనులు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ మన బడి-మన భవిష్యతు పనులు జరుగుతున్నాయని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నార కుప్పంలోని షికారి కాలనీలో పాఠశాల పనులకు ఏఈ అంచనాలు సిద్ధం చేసి ఎంపీడీవోకి పంపితే పట్టించుకోలేదని, అతడికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సీఈవో రవికుమార్‌నాయుడిని.. ఛైర్మన్ ఆదేశించారు. ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ చిత్తూరు జిల్లాలో అధికంగా ఉందని, ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర?యాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని తీర్మానం చేయాలని ఛైర్మన్ కోరగా జడ్పీటీసీ సభ్యులు ఆమోదించారు. వెదురుకుప్పం జడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, పెద్దమండ్యం ఎంపీపీ పూర?చంద్రిక మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టే పనులకు పంచాయతీల్లో తీర్మానం తీసుకోకుండా సీసీరోడ్లు నిర్మిస్తున్నారన్నారు.

## నెల్లూరులో దారుణం..
## బస్సు డ్రైవర్, కండక్టర్‌పై బ్లేడ్‌లతో దాడి



నెల్లూరు : నెల్లూరు నగరంలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఉన్న యువకులు సిటీబస్సును వెంబడించి డ్రైవర్, కండక్టర్‌పై బ్లేడ్లతో దాడిచేసి పరారయ్యారు. ఎస్‌ఏఎస్ సిటీ బస్సు సర్వీసులో నెల్లూరు రూరల్ మండలం మహాత్మ గాంధీనగర్‌కు చెందిన మన్సూర్ డ్రైవర్‌గా, ఇందుకూరుపేట మండలం గంగపట్నంకు చెందిన సలాం కండక్టర్‌గా పనిచేస్తున్నారు. సిటీ బస్సు గాంధీబొమ్మ వైపు నుంచి బోసుబొమ్మ వైపు బయలుదేరింది. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు రోడ్డుపై బైక్‌లు నిలిపి తిష్టవేశారుబైక్‌లు అడ్డంతీయాలని డ్రైవర్ హారన్ కొట్టినా పట్టించుకోకపోగా దుర్భాషలాడారు. దీంతో డ్రైవర్ బస్సుదిగి యువకుల వద్దకు వెళ్లగా.. వాగ్వాదం చోటుచేసుకుంది. డ్రైవర్ ఓ బైక్ తాళం తీసుకుని బస్సు ఎక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మద్యం మత్తులో ఉన్న యువకులు మరో బైక్‌పై బస్సును వెంబడించి బోసుబొమ్మవద్ద అడ్డుకున్నారు. బస్సులోకి వెళ్లి డ్రైవర్, కండక్టర్‌లపై బ్లేడ్‌లతో విచక్షణా రహితంగా దాడిచేసి పరారయ్యారు. బస్సుడ్రైవర్, కండక్టర్‌లను స్థానికులు చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. సమాచారం అందుకున్న సంతపేట ఇన్‌స్పెక్టర్ సోమయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సాంకేతికత ఆధారంగా నిందితులు నగరానికి చెందిన మదన్, అతని స్నేహితులుగా గుర్తించి గాలింపు చేపట్టారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ -ఆర్‌టీఐహెచ్ తిరుపతి...



తిరుపతి పెన్ పవర్ డిసెంబర్ 7, క్లౌడ్ టీమ్ ఆర్గనైజేషన్ సహకారంతో యెగువ వీధి గ్రామం, శ్రీకాళహస్తి గ్రామీణ మండలం లో "గ్రామీణ వినూత్న పర్యటన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం చిన్న, సూక్ష్మ మధ్య తరహా సంస్థలకు మార్కెటింగ్, నెట్‌వర్కింగ్ అవకాశాలను కల్పించడం మరియు వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే సంస్థలను డీపీఐఐటీ గుర్తింపు పొందిన స్టార్ట్‌అప్స్‌గా మార్చడం గా నిర్వాహకులు తెలిపారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శ్రీకాళహస్తి ఏపీయం, సీసీ, వీఓఏలు, స్థానిక కళాకారులు, ఆంధ్రప్ర దేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్, సీఫ్‌ఎల్ బృంద సభ్యులు, గ్రామ కార్యదర్శి, డీఆర్‌పీ (ప్రభుత్వ సబ్సిడీ పథకాలు) మరియు ఆర్‌టీఐహెచ్ బృందం పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారఈ సందర్భంగా పాల్గొన్న కళాకారులు మరియు వినూత్న మశీలులు తమ చేతి పనులు మరియు వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించారు. అధికారులతో, బ్యాంకు ప్రతినిధులతో ప్రజలతో జరిగిన పరస్పర చర్చల ద్వారా ఎంఎస్‌ఎంఈలకు కొత్త మార్కెట్ అవకాశాలు మరియు ఆర్థిక మార్గదర్శకత్వం లభించింది కార్యక్రమం అనంతరం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పాల్గొనినందుకు ధ్రువీకరణ పత్రాలు (పార్టిసిపేషన్ సర్టిఫి.కెట్లు) అందజేసి ప్రోత్సహించడం జరిగింది.ఈ విధమైన కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలోని ఇన్నోవేటర్ ను బలోపేతం చేయడంలో, సంప్రదాయ కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మరియు రాష్ట్రంలో వినూత్న వ్యాపారాల అభివృద్ధికి దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు

## ఎన్టీఆర్ స్టేడియంలో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్

### 2025 ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి..






పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్,07.మార్షల్ ఆర్ట్స్ ద్వారా క్రమశిక్షణ,సెల్ఫ్ డిఫెన్స్ అవసరమని పిలుపుగుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్%--%2025" కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీడిఫెన్స్ ఎంతో అవసరమని, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ సాధన వలన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యం పెంపొందుతాయని తెలిపారు. పిల్లలు క్రీడలను కేవలం డిఫెన్స్ కోసం మాత్రమే కాకుండా జీవితాన్ని శాంతంగా, నియమపాలనతో నడిపించే విలువైన శిక్షణగా స్వీకరించాలని ఎమ్మెల్యే సూచించారు. గత 25 సంవత్సరాలుగా పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించి నేషనల్ స్థాయికి తీసుకెళ్తున్నందుకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ సురేష్ ని మరియు నిర్వాహక బ ృందాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఛాంపియన్షిప్ ద్వారా గుంటూరు పిల్లలు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు లభిస్తున్నాయని, మరిన్ని యువతను మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కార్యక్రమంలో పొదిలి వాసు, పోపూరి నరేంద్ర, చింతకాయల శివ, బైరీ కళ్యాణ్ , లలిత శాస్త్రి మరియు బాలబాలికలు, ట్రైనర్లు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

### ఆర్ ఏం పీ కొండి శెట్టి సురేష్ ఆధ్వర్యంలో

## ఉభయ తెలుగు రాష్ట్రాలలో నూతన రాజకీయ పార్టీ ఆవిష్కరణ..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్,07.విజయవాడ భారత దేశ చరిత్రలో ఒక గ్రామీణ వైద్యుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీ ఆవిష్కరణ కార్యక్రమం 14 వ తేదీ డిసెంబర్ ఆదివారం ఉదయం 9.34 గంటలకు రాజకీయ పార్టీ నీ ఆవిష్కరించటం ఒకే రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ నీ ఆవిష్కరించటం నూతన చరిత్ర ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి ప్రథమ చికిత్స చేస్తూ ప్రజలతో కుటుంబ సభ్యుని వలె గ్రామీణ వైద్యుడికి ప్రజల నాడి తెలుసు కుటుంబ పరిస్తులు వారి సాధక బాధలు తెలుసు పేద మధ్య తరగతి ధనికుల స్థితిగతులు పరిస్థితులు ప్రజల జీవన నాడి జీవన విధానం వారి ప్రస్తుత ఇబ్బందులు అన్ని విషయాలలో గ్రామీణ వైద్యులకు ఒక అవగాహన ఉంటుంది స్వాతంత్రం వచ్చినటువంటి నేటి వరకు ఒక గ్రామీణ వైద్యుడు రాజకీయ పార్టీని స్థాపించడం రెండు తెలుగు రాష్ట్రాలలో ఒకేసారి పార్టీని ఆవిష్కరించడం నూతన చరిత్ర కొందరు చరిత్రలు తిరగ రాయడానికి ఈ భూమి మీదకి వస్తారు ఒకప్పుడు గుడివాడ నుండి వెండి ధరపై ఒక వెలుగు వెలిగిన మహానుభావులు రాజకీయ పార్టీలు స్థాపించి చరిత్రలు స ృష్టించిన మహానుభావులు ఎందరో ఉన్నారు అదే కోవ కు చెందిన కొండి శెట్టి సురేష్ బాబు గుడివాడలో పుట్టి పెరిగి జీవనం కోసం విజయవాడలో ఉంటూ అనేక వ్యవస్థలలో పని చేయుచు నేడు నూతన రాజకీయ పార్టీని రెండు తెలుగు రాష్ట్రాల పార్టీ బ్రోచర్ ఆవిష్కరణ చేయుచున్న గౌరవ డాక్టర్ అవార్డు గ్రహీత ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత పబ్లిక్ సోషల్ సర్వీస్ హీరో అవార్డు గ్రహీత రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా కొండి శెట్టి సురేష్ బాబు విజయవాడ గాంధీ నగర్ హనుమంతరాయ గ్రంథాలయం నందు ఘనంగా అభిమానుల మధ్య పెద్దల ఆశీస్సులు తో నూతన రాజకీయ పార్టీ ఆవిష్కరణ చేయు చున్నారు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్నిక సమయంలో రాజకీయ పార్టీలు గ్రామీణ వైద్యుల కు హామీలు నాయకులు ఇవ్వడం నాయకులు హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వక పోవటం హామీలు నేర వేర్చక పోవటం తరాలుగా జరుగుతుంది రెండు తెలుగు రాష్ట్రాల నుండి డా కొండి శెట్టి సురేష్ బాబు అభిమానులు శ్రేయోభి రాశులు మీడియా మిత్రులు గ్రామీణ వైద్యులు ప్రజా నాయకులు రాజకీయ విశ్లేషకులు ప్రజలు ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నారని నూతన రాజకీయ పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు గౌరవ డాక్టర్ అవార్డు గ్రహీత డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు 9885395466 విజయవాడ తన కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు

## రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించి,
## రోడ్లపై మార్చ్ చేయించిన గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్,07.గుంటూరు జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలను చేపడుతోంది. దీనిలో భాగంగా, గుంటూరు ఈస్ట్ సబ్-డివిజన్ పరిధిలోని లాలాపేట, ఓల్డ్ గుంటూరు, కొత్తపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సుమారు 150 మంది రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించబడిందిఅనంతరం, వారిలో చట్టబద్ధ జీవన విధానాన్ని అలవర్చేందుకు అవగాహన కల్పించేందుకు పోలీస్ పరేడ్ గ్రౌండ్%--%వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ %--%జిల్లా పోలీస్ కార్యాలయం%-ఎస్.బి.ఐ బ్యాంక్ సెంటర్%--%పోలీస్ పరేడ్ గ్రౌండ్ మార్గంలో ప్రత్యేక మార్చ్ నిర్వహించారుడీఎస్పీ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూచట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం వలన ఎదురయ్యే చట్టపరమైన శిక్షలు, వ్యక్తిగత భవిష్యత్తుపై వచ్చే ప్రతికూల ప్రభావాలు, కుటుంబాలపై ఏర్పడే మానసిక%--%ఆర్థిక భారం గురించి వివరించారు.శాంతి భద్రతలను కాపాడడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని, సమాజ అభివ ృద్ధికి ప్రతి పౌరుడు చట్టబద్ధతను అనుసరించడం అవసరమని సూచించారు.రౌడీ షీటర్లు జీవితాల్లో మార్పుకు అవకాశాన్ని ఉపయోగించుకుని, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు.ఉపాధి అవకాశాలను అన్వేషించి స్వయం సమ ృద్ధి దిశగా ముందుకు సాగాలని, ప్రజల సహకారంతో నేరాలను అరికట్టి శాంతి వాతావరణం నెలకొల్పడమే పోలీస్ శాఖ ధ్యేయమని తెలిపారు.లాలాపేట సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ... నేర చరిత్ర చివరికి వ్యక్తిని నాశనానికి నెడుతుందని పేర్కొన్నారు.సమాజంలో గౌరవం పొందాలంటే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఇకపై నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై పీడీ చట్టం సహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఓల్డ్ గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ...రౌడీ షీటర్లపై నిత్య పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రవర్తనలో మార్పులు తీసుకురావడంపై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నామని తెలిపారు.చట్ట ఉల్లంఘనపై సున్నా సహనం విధానాన్ని కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.యువతను నేరాలకు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలను విస్త ృతంగా నిర్వహిస్తామని చెప్పారు.ఓల్డ్ గుంటూరు ఎస్సై రెహమాన్ కౌన్సెలింగ్ కి హాజరైన రౌడీ షీటర్లతో నేర ప్రవర్తనకు దూరంగా ఉండటం, సత్ప్రవర్తన పాటించడం కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ డిఎస్పీ తో పాటు లాలాపేట సీఐ శివ ప్రసాద్ , ఓల్డ్ గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ , కొత్తపేట ఎస్సైలు రమేష్ , సుబ్బారావు పాల్గొన్నారు

## విబ్రియోతో రొయ్య విలవిల



. తోటపల్లిగూడూరు, : జిల్లాలోని తీర ప్రాంత మండలాల్లో సుమారు 32 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా- వరుస తుపాన్లు, వాటి కారణంగా ఉష్ో?గ్రతలు పడిపోవడం.. విద్యుత్తు సరఫరాలో అంతరాయాల ప్రభావం ఆక్వా సాగుపై తీవ్రంగానే పడింది. దీంతో ఏరియేటర్లు నడిపి ఆక్సిజన్ అందించారు. రొయ్యలను బతికించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా మంచు ప్రభావం, రాత్రి ఉష్ో?గ్రతలు పడిపోవడంతో వనామీ రొయ్యలు ఆహారం సరిగా తీసుకోవడం లేదు. దాంతో వాటిలో రోగ నిరోధకశక్తి తగ్గి.. విబ్రియో వైరస్ సోకి చనిపోతున్నాయి.వైట్ స్పాట్ కూడా వేధిస్తోంది. ఈ పరిస్థితుల్లో 'ఉష్ో?గ్రతలు పడిపోతే మేతను ఆపడమో.. తగ్గించడమో చేయాలని, రొయ్యల పెరుగుదల స్థితి, ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ.. మేతలో విటమిన్ సి, బి కాంప్లెక్స్ ఔషధాలు, జీర?శక్తిని పెంచే ఎంజైమ్‌లు కలపాలని ముత్తుకూరు మత్స్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మాధవన్ సూచించారు.

## పల్లెల్లో ఉపాధి హుష్!

కృషా? ప్రతినిధి : ఆధునిక యంత్రాలు పల్లెల్లో ఉపాధిని దెబ్బతీస్తున్నాయి. యంత్రాల వినియోగం పెరిగిపోవడంతో ఈ సీజన్లో సాధారణ పద్ధతుల్లో వరి కోత నూర్పిడిలకు డిమాండ్ తగ్గింది. గతేడాదితో పోలిస్తే వ్యవసాయ కార్మికులకు కోత, కట్టేత పనులకు సంబంధించి రెండున్నర వేల రూపాయల మేర ఆదాయం తగ్గిపోయింది. మరోపక్క పని దినాలు కూడా తగ్గాయని వారు వాపోతున్నారు. క ృషా? జిల్లా ఘంటసాల మండలం కొత్తపల్లి పంచాయతీలో 920 ఎకరాల్లో వరి సాగవుతోంది. గత ఏడాది 170 ఎకరాలు యంత్రాలతో నూర్పిడి చేశారు. 750 ఎకరాలు సాధారణ పద్ధతుల్లో కోత కోశారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 25 తేదీ వరకు గ్రామంలోని 140 మంది వ్యవసాయ కార్మికులు 35 రోజులు పనులు దొరికాయి. పక్క గ్రామాలకు చెందిన కొందరు వ్యవసాయ కార్మికులు కూడా ఈ గ్రామంలో కోత, కట్టేత పనులు చేశారు. ప్రస్తుత ఏడాది సీజన్లో ఈ గ్రామానికి ఆరు యంత్రాలను ఈ పనుల నిమిత్తం తీసుకొచ్చారు. సాధారణ పద్ధతుల్లో కోతలకు వాతావరణం అనుకూలించపోవడంతో యంత్రాలతోనే ఎక్కువగా వరి నూర్పిడి చేశారు. దీంతో, నవంబర్ రెండు నుంచి డిసెంబర్ నాల్గో తేదీ మధ్యకాలంలో సగటున పది రోజులు మాత్రమే వ్యవసాయ కార్మికులకు పనులు దొరికాయి. మరో తొమ్మిది రోజుల్లో ఈ గ్రామంలో కోతలు పూర్తవుతాయి. ప్రస్తుత సీజన్లో మొత్తం 19 రోజులు మాత్రమే వ్యవసాయ కార్మికులకు పనులు దొరుకుతున్నాయి. గతేడాదితో పోలిస్తే కోత, కట్టేతల్లో ఒక్కొక్కరు 16 రోజుల పనిదినాలు కోల్పోతున్నారు. యంత్రాలను ఉపయోగించిన పొలాల్లో కుప్ప నూర్పిడి పనులు ఉండవు. దీంతో, కుప్పనూర్పిడి పనిదినాలు మరో తొమ్మిది రోజులు తగ్గిపోతాయని వ్యవసాయ కార్మికులు చెబుతున్నారు. మొత్తంగా పరిశీలిస్తే ఒక్కో కార్మికుడికి 25 రోజుల పనిదినాలు తగ్గిపోతున్నాయి. సగటున ఒక్కొక్కరు రోజుకు రూ.750 చొప్పున మొత్తం 25 రోజులకు రూ.18,750 కోల్పోతున్నారు. ప్రస్తుత సీజన్లో క ృషా? జిల్లాలో 3.87 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. 60 శాతానికిపైగా విస్తీర?ంలో వరి నూర్పిడికి యంత్రాలనే ఉపయోగిస్తుండడంతో పనిదినాలు తగ్గి ఆదాయాన్ని కోల్పోతున్నామని వ్యవసాయ కార్మికులు వాపోతున్నారవ్యవసాయ పనుల కూలిలోనూ కోవరిలో మగతా పనులు ఎక్కువ. ఎకరాలు లెక్కన చేసిన పనులకు నగదు చెల్లిస్తారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో యంత్రాలు ప్రవేశించడంతో సాధారణ పద్ధతుల్లో కోత, పన తిరగేయడం, కట్టేత పనులకు డిమాండ్ తగ్గింది. గత సీజన్లో ఎకరా కోతకు సగటున రూ.7 వేలు, పనలు తిరగేయడానికి రూ.1000, కట్టేతకు రూ.6 వేల చొప్పున వచ్చేది. ప్రస్తుత సీజన్లో కోతకు రూ.6 వేలు, పనలు తిరగేయడానికి రూ.1000, కట్టేతకు రూ.5 వేలు మాత్రమే వస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎకరా ఒక్కంటికీ కార్మికులకు రూ.2,200 వరకూ ఆదాయం వరకు తగ్గిపోయిందివ్యవసాయ పనులు తగ్గిపోయాంవాతావరణంలో మార్పులతో రైతులు ఎక్కువగా యంత్రాలతో కోతలు కోయించారు. మా గ్రామంలో ఇప్పటి వరకు 12 రోజులు మాత్రమే పని దొరికిం ఈ సీజన్‌లో కోత, పన తిరగేయడం, కట్టేత పనులకు కూలి తగ్గించారు. మగతా పనుల్లో క్షణం తీరిక ఉండదు. చేసిన పనికే కూలి దక్కుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రెక్కలు ముక్కలు చేసుకున్నా రోజుకు రూ.500 నుంచి రూ.600 వరకు తెచ్చుకోవడం కష్టంగా మారిందిపడమట నాగార్జున, వ్యవసాయ కార్మికుడు, కొత్తపల్లి

# సెయింట్ చార్లెస్ హైస్కూల్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 07:చిలకలూరిపేట : పట్టణంలోనీ పెదనందిపాడు రోడ్డు మార్గంలో వున్న సెయింట్ చార్లెస్ హైస్కూల్ లో ఆదివారం వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరయ్యారు. అలాగే పట్టణ ఎస్సై చెన్నకేశవులు పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలలో కూడా రాణించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. క్రీడల వలన మానసిక వికాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సుపీరియర్ సిస్టర్ శాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ యం. సుప్రియ తో పాటు సమాజ సేవకులు చుక్క విన్సెంట్ పాల్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ బుడే విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# కులమతాలు.. వర్గ, ప్రాంతీయాభిమానాలకు అతీతుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు చర్చావేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి.



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 07:చిలకలూరిపేట : కులమతాలు...వర్గాలు..ప్రాంతీయాభిమానానికి అతీతమైన మహోన్నతుడు స్వర్గీయ పొట్టి శ్రీరాములని, ఆయన తెలుగుజాతికోసం చేసిన త్యాగాన్ని, సేవల్ని తెలుగుప్రజలు చిరకాలం గుర్తుంచుకో వాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారుపట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాజధానిలో ఏర్పాటుచేయనున్న పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుపై శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆదివారం నిర్వహించిన చర్చావేదికకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్, ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమి నాయకులతో కలిసి ప్రత్తిపాటి అమరజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రత్తిపాటి గారి చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహం..ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, మనకంటూ ఒక గుర్తింపును ఇచ్చిన మహానుభావుడు, త్యాగధనుడు పొట్టి శ్రీరాములు గారి 58 అడుగుల కాంస్య విగ్రహంతో పాటు, రాజధాని అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు స్మృతివనం, మ్యూజియం, లైబ్రరీ ఏర్పాటు చేయడం ప్రజలందరికీ గర్వకారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతి ఉనికి ఉన్నంత కాలం నిలిచి ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటులో రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని భాగస్వాముల్ని చేయాలనే మంచి ఆలోచనతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్ మంచి కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి ప్రశంసించారు. విగ్రహ ఏర్పాటుకు భూమిచ్చిన ప్రభుత్వం, నిధులివ్వడం సమస్యకాదని, కానీ మనజాతి గర్వించే మహానాయకుడి ప్రతిమలో అందరి భాగస్వామ్యం.. సహకారం ఉండటం ఆమోదనీయం.. హర్షనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉన్నంత కాలం వారి ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేం న్నారు.రాకేశ్ కూడా రోశయ్య స్థాయికి ఎదగాలి..రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, యువనాయకుడు డూండీ రాకేశ్ వ్యక్తిత్వంలో, పనితనంలో తనకు తానే సాటి అని, ప్రత్యేక గుర్తింపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ మన్ననలు పొంది, వారికి ప్రీతిపాత్రమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు కొణిజేటి రోశయ్య తనను ఎంతగానో అభిమానించేవారన్న ప్రత్తిపాటి..పార్టీలకు అతీతంగా ప్రజలకోసం ఆయన స్పందించే తీరు ఎప్పటికీ మరువలేనిదన్నారు. తానెప్పుడు వెళ్లి కలిసినా.. పుల్లారావు అడిగే ప్రతి పని చేయమని అధికారులకు చెప్పేవారని ఈ సందరరేగా ప్రత్తిపాటి గతానుభవాల్ని గుర్తుచేసుకున్నారు. ఆయన స్థాయికి డూండీ రాకేశ్ ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, అది కష్టమైనా రాకేశ్ సాధిస్తాడనే నమ్మకం తనకుందని ప్రత్తిపాటి చెప్పారు. రాకేశ్.. తాను లోకేశ్ తో కలిసి యువగళం పాదయాత్రలో సుదీరకాలం పాల్గొన్నామని, నేడు రాజధానిలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటులో రాకేశ్ పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తులూరి సుబ్బు, ఐనవోలు సాంబశివరావు, కొత్త కోటేశ్వరరావు , రాచమల్లు సూర్యారావు, కనమర్లపూడి రమేష్, అమరా మణి కుమార్, గుర్రం సాంబశివరావు , చెవూరి కృష?మూర్తి, మమ్మీ డాడీ శ్రీను, రాచుమల్లు బద్రి, కొత్తూరి ప్రదీప్, గుప్తా, మద్ది అప్పారావు, కొలిశెట్టి రంగా, అమరా రమాదేవి, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, కాకరపర్తి రజనీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## నిజామ్ సేవకు సలాం కొడుతున్న ప్రజానీకం:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్7:ఆపదలో ఉన్న వారికి భరోసా కలిపిస్తున్న నిజామ్ఎదుటి వారికి కష్టం లేకుండా తాను ఇష్టంగా చేస్తున్న సేవలుశాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు చేసే సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న నిజావ్కష్టాలు ఎదురొడ్డి సేవ చేయటం మంచి తనానికి మారు పేరు అన్న శాసన సభ్యులు నరేంద్ర వర్మ రాజుచందోలు గ్రామంలో పేదలకు సాయం చేయాలని సంకల్పం ను శాసన సభ్యులు నరేంద్ర వర్మ రాజు చేసేసేవను ఆదర్శంగా తీసుకొని నిజామ్ ముందుకు సాగుతున్నారు.ఆయన చేసే సేవలు చూసి చందోలు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చందోలు గ్రామంలో %ంఎ% నజీముద్దీన్ అనే వ్యక్తి నిత్యం దర్జీ గా జీవనం సాగిస్తూ ఉండేవాడు. గత నెలలో దర్జీ కి పక్షవాతం వచ్చింది. అప్పటి నుండి తన కుటుంబ జీవనం గడవటమే కష్టంగా మారింది. వీరి విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజామ్ వారికి వచ్చిన కష్టాన్నీ మార్చటానికి తన వంతు సాయం ఇష్టంగా చేశారు. వీరికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన చేసిన సేవకు అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందరరేగా నిజామ్ మాట్లాడుతూ మనం ఏ పని చేసిన కష్టం భావించకుండా ఇష్టంగా చేయాలి అన్నారు. పేదలు కష్టాలు తెలుసుకొని ఇలా సేవ చేయటం ఇక అదృష్టం అన్నారు. ఇలా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు స్వార్థం కోసం కాకుండా నిస్వార్థంగా ప్రతి ఒక్కరూ సాయం చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో చందోలు జిల్లా పరిషత్ చైర్మన్ అన్వర్ బేగ్, సలీం, సయ్యద్ జునైద్,సలాం, అహందుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## వినుత్వం.. సేవా భావంతో అభాగ్యులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తుంది



చల్లపల్లి పెన్ పవర్ డిసెంబర్ 7: రామానగరం కు చెందిన గంజాల శ్రీను వయసు 35 అనే వ్యక్తికి పోలియో వలన కలిగిన అంగవైకల్యం తో పదిహేను సంవత్సరాల నుంచి తన పని తాను చేసుకోలేని పరిస్థితికి చేరుకున్నాడు ఐదు సంవత్సరాల క్రిందట.తల్లిదండ్రులు ఇద్దరు ఒకరి తర్వాత ఒకరు అనారోగ్యంతో మృతి చెందారు అతనికి ఇద్దరు అక్కలు ఇద్దరు లోకజ్ఞానం తెలియని అభాగ్యులు విషయం తెలుసుకున్న వెంటనే రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో డీసి చైర్మన్ నిడమానూరి దిలీప్,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, ముమ్మనేని సన్నీ, జన్ను నాంచారయ్య, పుచ్చగడ్డ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..

## ఏపీఎన్ ఎన్జీఓ చల్లపల్లి యూనిట్ అధ్యక్షునిగా మాధవేంద్రరావు



చల్లపల్లి పెన్ పవర్ డిసెంబర్ 7: ఏపీఎన్ ఎన్జీఓ అసోసియేషన్ చల్లపల్లి యూనిట్ నూతన అధ్యక్షునిగా చల్లపల్లి పంచాయతీ ఈఓ పేర్ని వెంకట మాధవేంద్రరావు ఎన్నికయ్యారు. ఆదివారం చల్లపల్లి ఎంపీడీఓ కార్యాలయం హాలులో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా మాధవేంద్రరావు, కార్యదర్శిగా సీహెచ్.వీ.డీ ప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షునిగా పీ.బ్రహ్మానందబాబు, ఉపాధ్యక్షులుగా జీవీ రమణ, ఎం.రాజకుమారి, వై.శాంసన్ బాబు, సంయుక్త కార్యదర్శులుగా జీ.రాంబాబు, ఏ.శ్రీనివాసరావు, అబ్దుల్ వాజీద్, వై.శివ నాగలక్ష్మి, కోశాధికారిగా కే.రామ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పర్యవేక్షణ చల్లపల్లి యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట సుధాకరరావు పర్యవేక్షణలో ఎన్నికల అధికారి బీ.రాజేంద్ర కుమార్, సహాయ ఎన్నికల అధికారి శిర్విశెట్టి సురేష్ ఈ ఎన్నికలు నిర్వహించారు. సత్కారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ ఏఓ సీతారామయ్య, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నూతన కార్యవర్గమును ఘనంగా సత్కరించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా..అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యార్లగడ్డ పంచాయతీ ఈఓ చెరుకూరి శ్రీనివాసరావు, వెలువోలు ద్రాక్షాయణి, వెంకటేశ్వర్లు, వీఆర్ఓలు ఓగిరాల నాగ మల్లేశ్వరరావు, తూము శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా..చల్లపల్లి యూనిట్ ఈసీ సభ్యులుగా కళ్లేపల్లి రవి అంకినీడు, పూషడపు విష?, వేమూరి లావణ్య,వై.నాగలక్ష్మి, ఎస్.నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

## ఏపీఎన్ ఎన్జీఓ చల్లపల్లి యూనిట్ అధ్యక్షునిగా మాధవేంద్రరావు



చల్లపల్లి పెన్ పవర్ డిసెంబర్ 7 ఏపీఎన్ ఎన్జీఓ అసోసియేషన్ చల్లపల్లి యూనిట్ నూతన అధ్యక్షునిగా చల్లపల్లి పంచాయతీ ఈఓ పేర్ని వెంకట మాధవేంద్రరావు ఎన్నికయ్యారు. ఆదివారం చల్లపల్లి ఎంపీడీఓ కార్యాలయం హాలులో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా మాధవేంద్రరావు, కార్యదర్శిగా సీహెచ్.వీ.డీ ప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షునిగా పీ.బ్రహ్మానంద బాబు, ఉపాధ్యక్షులుగా జీవీ రమణ, ఎం.రాజకుమారి, వై.శాంసన్ బాబు, సంయుక్త కార్యదర్శులుగా జీ.రాంబాబు, ఏ.శ్రీనివాసరావు, అబ్దుల్ వాజీద్, వై.శివ నాగలక్ష్మి, కోశాధికారిగా కే.రామ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పర్యవేక్షణ చల్లపల్లి యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట సుధాకరరావు పర్యవేక్షణలో ఎన్నికల అధికారి బీ.రాజేంద్ర కుమార్, సహాయ ఎన్నికల అధికారి శిర్విశెట్టి సురేష్ ఈ ఎన్నికలు నిర్వహించారు. సత్కారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ ఏఓ సీతారామయ్య, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నూతన కార్యవర్గమును ఘనంగా సత్కరించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా..అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా యార్లగడ్డ పంచాయతీ ఈఓ చెరుకూరి శ్రీనివాసరావు, వెలువోలు ద్రాక్షాయణి, వెంకటేశ్వర్లు, వీఆర్ఓలు ఓగిరాల నాగ మల్లేశ్వరరావు, తూము శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా..చల్లపల్లి యూనిట్ ఈసీ సభ్యులుగా కళ్లేపల్లి రవి అంకినీడు, పూషడపు విష?, వేమూరి లావణ్య,వై.నాగలక్ష్మి, ఎస్.నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

# పేదల ఆరోగ్యమే కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత

### ప్రత్తిపాటి ఫౌండేషన్, దీన్ దయాళ్ శ్రవణ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 39వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 07:చిలకలూరిపేట : పేదల ఆరోగ్యరక్షణకోసం అందించే ఉచిత వైద్యసేవలే తమకు, తమ ప్రభుత్వానికి ఎక్కువ సంతృప్తి నిస్తాయని, ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు పిలుపుమేరకు పీ-4 కార్య క్రమంలో భాగంగా స్వఛరేద సంస్థలు. ప్రముఖ వైద్యుల సహాయ సహకారాలతో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు నాణ్యమైన వైద్యసేవల్ని ఉచితంగా అందిం చడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ తమకు దక్కిన వరంగా భావిస్తోం దన్నారు. కూటమిప్రభుత్వం త్వరలోనే సంజీవని పేరిట రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా వినూత్న ఆరోగ్యపథకం ప్రారంభించనుందన్నారు. రూ.20 లక్షల విలువైన వైద్యసేవల్ని ఉచితంగా పొందే అవకాశం కల్పిస్తోందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ శ్రవణ్ సంస్థ సహకారంతో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన 39 వ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ఆదివారం ప్రారంభించారు. చెవిటి, మూగ సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన పరికరా లను కూడా ఉచితంగా అందించే సువరా?వకాశాన్ని వినికిడి సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.త్వరలోనే క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం .. రూ.5,200 నియోజకవర్గమే లక్ష్యంగా ఈ వైదబిరం ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో 1600 మంది రిజిస్టర్ చేయించుకున్నారని, ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వ హించిన శిబిరాల్లో ఎక్కడాలేని విధంగా అధికసంఖ్యలో వినికిడి సమ స్యలతో బాధపడేవారు కార్యక్రమానికి వచ్చారన్నారు శిబిరానికి వచ్చినవారికి రూ.1000 నుంచి రూ.20,000 విలువగల వినికిడి యంత్రాల్ని ఉచితంగానే అందచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా చిన్నారులకు రూ.20వేల కంటే ఎక్కువ విలువైన పరిక రాలు అవసరమైతే. సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా అందించే వెసులుబాటు కల్పించామన్నారు. ఈ నెలలోనే త్వరలో క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి.. రూ.5,200 విలువైన వ్యాక్సిన్ ను క్యాన్సర్ బాధితులకు అందచేస్తామన్నారు. ఈ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్, ఇన్నర్ వేర్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు17 నెలల్లో రూ.12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందించాంఎన్టీఆర్ వైద్య సేవ కింద అందించే వైద్యసేవలు కాకుండానే ఈ 17 నెలల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) సాయం లబ్ధిదారులకు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఇకపై ప్రతినెలా నియోజకవర్గంలో ఎక్కడో ఒకచోట ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని, అలానే ప్రతి 2 నెలలకోసారి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణ వైద్య సేవల నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నిర్వాహకులు రామాంజనేయులు, కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నా

# భారతదేశం ప్రపంచానికి తలమాణికం-ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక దేశం భారత్ అని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కొనియాడారు.ఇస్కాన్ భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లీవ్ గీత కో-ఆర్డినేటర్ వెలగ కళ్యాణి ప్రసాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి మహా మహోత్సవాన్ని పురస్కరించుకొని భగవద్గీత పై శ్లోక పఠన,క్విజ్ పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోము వీర్రాజు మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన చరిత్ర కలిగిన ఏకైక దేశం భారత్ అని పొగిడారు.మనమంతా భారతదేశంలో పుట్టడం పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు.ఈ దేశంలో పుట్టిన ఎంతో మంది మేధావులు దేశ విదేశాలలో గొప్ప ఉన్నతమైన స్థితిలో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం భరత గడ్డమీద జన్మించడమే అన్నారు.భగవద్గీతకు,వేదాలు వంటి పవిత్ర ఆధ్యాత్మిక గ్రంథాలకు నిలయం మన దేశమని భగవద్గీత మానవుని దయానందిక జీవితానికి సంబంధించిన సత్యాలను విసదీకరిస్తుందన్నారు.ప్రపంచంలోని కొన్ని దేశాలు భారత్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నా ప్రధాని మోదీ శాంతియుతంగా ఉండడానికి ప్రధాన కారణం భగవద్గీతలోని కొన్ని నిజ సత్యాలను గ్రహించి వాటి ఆధారంగా పాలన సాగించడమే అన్నారు.ఎంతోమంది మహానుభావులు భగవద్గీతను చదివి అందులోని సారాన్ని గ్రహించి ప్రపంచ దేశాలకు వెళ్లి తాము గడిచిన అద్భుత జ్ఞానాన్ని ఆ దేశ వాసులకు తెలియజేసి వారిలో ఆధ్యాత్మిక భావాన్ని కలగ చేస్తున్నారంటే దానికి ప్రధాన కారణం భగవద్గీత గొప్పతనం అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలైన అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ బాలగంగాధర్ తిలక్ గాంధీజీ పొట్టి శ్రీరాములు ఝాన్సీ లక్ష్మీబాయి మహోన్నతమైన వ్యక్తులు భగవద్గీతను నిత్యం పారాయణం చేసిన వారే అన్నారు. భగవద్గీతను అభ్యసించడం కారణంగానే వారు గొప్ప వ్యక్తులుగా పేరు ప్రఖ్యాతలు గాంచరన్నారు.మారుమూల వాదాలకుంట గ్రామానికి చెందిన కళ్యాణి ప్రసాద్ దంపతులు ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇటువంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు.తాము ఇంట్లోనే ఉంటూ భజనలు చేస్తూ సంకీర్తనలు పాడుతూ ఉండటమే కాకుండా బయట ప్రపంచానికి భగవద్గీత యొక్క గొప్పతనాన్ని శ్రీకృష్ణ భగవానుడు తెలియజేసిన సత్యాన్ని ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులు చేయడం అభినందనీయం అన్నారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ మానవ మనుగడకు ఆధారం భగవద్గీత అని అన్నారు.భగవద్గీత నిత్యం పారాయణం చేయడం వలన ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుందన్నారు.మానవ జన్మ సార్ధకం కావాలంటే నిత్యం పారాయణం చేయాలన్నారు.అనంతరం నిర్వాహకులు కళ్యాణి ప్రసాద్ మాట్లాడుతూ పూజ్య గురువులు లీలా పురుషోత్తమ ప్రభుజి వంటి మహోన్నతమైన వ్యక్తుల ఆశీస్సులతో తాము గ్రామ గ్రామాల్లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.భగవద్గీత పోటీలకు సంబంధించి కొయ్యలగూడెం దేవరపల్లి తాళ్లపూడి కొవ్వూరు తదితర మండలాలు పర్యటించి వివిధ విద్యా సంస్థలలోని విద్యార్థులను చైతన్య పరిచామన్నారు.కార్యక్రమంలో భాగంగా విజేతలకు,పోటీల్లో పాల్గొన్నవారికి అతిధి సోము వీర్రాజు చేతుల మీదుగా నగదు,ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు నాయకులు పెనుమత్స రంగరాజు,ఇల్లూరి పెంటల రాజు,గెల్లా శ్రీనుబాబు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాలపురంలో ఘనంగా కుంతీదేవి ఉత్సవాలు



**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :మండల ప్రధాన కేంద్రమైన గోపాలపురంలోని పెద్దగూడెంలో శ్రీ కుంతిదేవి అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.ఉత్సవాలను పురస్కరించుకుని గరగ నృత్యాలు,విచిత్ర వేషధారణలు,డప్పు వాయిద్యాలు వంటివి నిర్వాహకులు ఏర్పాటు చేశారు.సమాజంలోని కేవలం మాల కులస్తులు మాత్రమే కుంతీదేవి ఉత్సవాలను పూర్వకాలం నుండి సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ ఉంటారు.దీనికి సంబంధించి పూర్వీకులు ఒక పురాణ గాధను చెబుతూ ఉంటారు.కురుక్షేత్ర సంగ్రామం అనంతరం పాండవుల తల్లి పాండురాజు భార్య అయిన కుంతీదేవిని సమాజంలోని అష్టాది వర్ణముల వారు చేరదీయలేదు.దీంతో మానసిక వేదనకు గురైన కుంతీదేవి మాలల ఇండ్లకు చేరిందని చెబుతారు.తమ ఇంటికి వచ్చిన కుంతీదేవిని ఆ కులస్తులు ఆడబిడ్డగా భావించి చేరదీసారనేది గ్రామాల్లోని ప్రజల అభిప్రాయం.అత్తవారి ఇంటి దగ్గర ఉండే అమ్మవారిని ఉత్సవాల సందర్భంగా పుట్టింటి వారింటికి తీసుకురావడం ఆనవాయితీ.కాలనీ మధ్యలో అమ్మవారికి తాత్కాలికంగా నివాసయోగ్యం ఉండే పూరి గుడిసె ఏర్పాటు చేస్తారు.అక్కడ చిన్న గుంట తవ్వి దానిపై అమ్మవారిగా భావించిన కొత్త కుండను పెట్టి పసుపు రాసి కుంకుమ బొట్లు పెడతారు.దానిపై కొత్త చేటను బోర్లిస్తారు.ప్రతినిత్యం ఉదయం సాయంత్రం సమయంలో ఆవు పేడతో పరిసరాలను అలికి ముగ్గులు పెట్టి ధూప దీప నైవేద్యాలు సమర్పించి దాని చుట్టూ ప్రదక్షిణలు చేసి జానపద గీతాలు ఆలపిస్తారు.ఈ తరహాలో సుమారు నెలరోజులు పూజలు చేస్తారు.అనంతరం ఒక శుభ ముహూర్తంన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ఒక కొత్త బుట్టలో కుంతీదేవి అమ్మవారి మట్టితో తయారు చేసిన ఉత్సవ విగ్రహాన్ని నందీశ్వరుడు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తారు.మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు,విచిత్ర వేషధారణలు బాణాసంచా కాల్పుల నడుమ అమ్మ వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుంది.అనంతరం అమ్మవారిని గ్రామంలోని ఊర చెరువులో నిమజ్జనం చేయడంతో పండుగ పూర్తయినట్లు అవుతుంది.

# నేడు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్7:** వై.రామవరం ఎంపీడీవో ఆఫీసులో సోమవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని ఎంపీడీఓ కె. బాపన్న దొర తెలిపారు. రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ సహకారంతో ఉచితంగా జనరల్ మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి నారా భువనేశ్వరి ముఖ్య అతిథి అని తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు దిశ నిర్దేశం చేస్తూ సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ సేవా భావి నారా భువనేశ్వరి ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు.




# చిల్లంగిలో ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవ వేడుకలు.



-ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 7**:కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.చిల్లంగి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రముఖ పారిశ్రామికవేత్త,గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ప్రతి యేటా ఘనంగా నిర్వహించడంపట్ల కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా ముందుగా చింతల తోటలో ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కిర్లంపూడి, జగపతినగరం, గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, వేలంక, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులు అభినయ శ్రీ ను ఆదర్శంగా తీసుకోవాలి-బేతాళ వీరస్వామి

**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :విద్యార్థులు లక్ష్యసాధనే ధ్యేయంగా చదువులు సాగించాలని పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బేతాళ వీరస్వామి సూచించారు.నియోజకవర్గంలోని గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల రమణమ్మ తిరుపతిరావు దంపతుల ద్వితీయ కుమార్తె అభినయశ్రీ ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు పొంది ఎంబిబిఎస్ సీటు సాధించారు.ఈ సందర్భంగా పార్డ్ ఇండియా సంస్థ అధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వీరస్వామి మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించి ఎంతోమందిని విద్యావంతులు చేయాలనేదే తమ సంస్థ ప్రధాన ధ్యేయం అన్నారు.మనిషి కేవలం విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.అందులో భాగంగానే సంస్థ ఆధ్వర్యంలో బడి తరువాత పిల్లలకు ట్యూషన్ తరగతులు,కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలకు తర్ఫీదు వంటివి ఏర్పాటు చేస్తూ ఉంటామన్నారు.మారుమూల గ్రామానికి చెందిన అభినయ శ్రీ




పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటును కైవసం చేసుకోవడం అభినందనీయం అన్నారు.విద్యార్థిని విద్యార్థులు లక్ష్యానికి చేరుకోవడానికి పట్టుదల కృషితో చదువుకోవాలని హితవు పలికారు.కార్యక్రమంలో భాగంగా అభినయ శ్రీ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు అంబటి శ్రీనివాసరావు,కారుమంచి గణేష్,మోసాల కొండలరావు,దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు,ఇంజమూరి సుబ్బారావు,ధర్మ,బెల్లపు శ్రీనివాసరావు,వీర్రాజు,హరి,అచ్యుతరావు,సుంకవల్లి సత్తిరాజు తదితరులు అధిక పాల్గొన్నారు.

# టిట్కోయలను రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు కల్పించాలి.

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 07.**అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఈరోజు తాడేపల్లిగూడెంలో టిట్కోయలను రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు తీర్చాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మహిళలు బయటకు వచ్చి ర్యాలీ నిర్వహించి రోడ్డుమీద రాస్తారోకో చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సెక్రటరీ పొగాకు పూర్ణ పాల్గొని ఏ బ్లాక్ లో వాళ్లందరికీ రుణమాఫీ జరిగిందని అదేవిధంగా కూడా రుణమాఫీ చేయాలని వైయస్సార్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్యాంకు రుణాలు కడుతుంటే ఈ టిడిపి ప్రభుత్వం అడ్డుకుందని ఈరోజున మళ్లీ వీళ్ళే బ్యాంకు రుణాలు కట్టమంటున్నారని రికవరీ బాయ్స్ వచ్చి మహిళల మీద అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వీటిని అడ్డుకోవాలని మాకు రుణమాఫీ చేయాలని కనీస అవసరాలు తీర్చాలని పాముల బెడదను తగ్గించాలని శుభ్రంగా చెత్తను ఎత్తివేయాలని ఈ రుణమాఫీ కనీస అవసరాలు తీర్చే వరకు మహిళలందరము కూడా మేము పోరాటం చేస్తామని వాళ్ళకి అండగా ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి యశోద ఎం పావని మండల కార్యదర్శి పి.సత్యవతి మహిళలు పాల్గొన్నారు




# ఈతకోటలో డిసెంబర్ 28న బీసీ చైతన్య వేదిక భారీ బహిరంగ సభ



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 7:**రావులపాలెం శివారు ఈతకోట వద్ద డిసెంబర్ 28న మధ్యాహ్నం 2 గంటలకు బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుంది. బీసీ మేధావులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులతో కలిసి అన్ని వర్గాల బీసీలకు ప్రత్యేక ఆహ్వానం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవెల్లి శ్రీనివాస్ పాల్గొననున్న ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. బీసీ సంఘాలకు చెందిన 139 కులాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి బీసీల ఐక్యత, బలాన్ని చాటాలని నిర్వాహకులు కోరారు.బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, జనాభా నిష్పత్తి ఆధారంగా శాసనసభల్లో హక్కుల సాధన, బీసీ రక్షణ చట్టం అమలు వంటి ముఖ్య డిమాండ్లను అన్ని పార్టీలకు వినిపించే వేదికగానే ఈ మహాగర్జన సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కోనసీమ జిల్లా బీసీ చైతన్య వేదిక నేతలు మట్టపర్తి సూర్యచంద్రరావు, మట్టపర్తి చంద్రశేఖర్, అడ్వొకేట్ బొంతు గౌరీశంకర్, దూనబోయిన పల్లంరాజు, అరటి కట్ల త్యాగరాజాచార్యులు, రాయుడు లక్ష్మణరావు తదితరులు బీసీలు ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి-ఎమ్మెల్సీ వీర్రాజు




**గోపాలపురం,పెన్ పవర్ డిసెంబర్ 7** :భారత జనతా పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు.బిజెపి మండల పార్టీ సమావేశం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.మండలంలోని వెదుళ్ళకుంట గ్రామంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు,బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు.పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు.వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు.భారతీయ జనతా పార్టీ అంటే భారతీయులను ఉద్ధరించేదన్నారు.ఈనాడు దేశ విదేశాల్లో ప్రధాని మోదీకి జేజేలు కొడుతున్నారంటే ఆయనకు పాలనపై ఉన్న పట్టు దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం శ్రమించడమే కారణంగా అభివర్ణించారు.మోదీ ప్రభంజనం కొనసాగుతున్నదని రాబోయే ఎన్నికల్లో సైతం విజయం మాదే అని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా వ్యవహరిస్తూ మారుమూల పల్లెల నుండి పట్టణాల వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు.కార్యక్రమం అనంతరం వెదుళ్ళకుంట గ్రామానికి చెందిన బొడ్డు వీరరాఘవులు పితృమూర్తి ఇటీవల మృతి చెందారు.అయితే బిజెపి నాయకులు ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చరు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం బిజెపి ప్రముఖులు పెనుమత్స రంగరాజు,ఇల్లూరి పెంటల రాజు,గెల్లా శ్రీను బాబు తదితరులు ఉన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించిన ఎంపీల బృందం



**ఏలూరు డిసెంబర్ 7 పెన్ పవర్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను ఆదివారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో సీఎం రమేష్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా, ఇవాళ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రమేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల నిమిత్తం ఢిల్లీ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పలువురు ఎంపీలు ఈరోజు తమ సహచర ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించేందుకు ప్రత్యేకంగా కడప వెళ్లారు. వీరిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్, గత లోక్ సభలో ఎంపీగా ఉండి ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పర్వేష్ వర్మ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు,ఇతర లోక్ సభ ఎంపీలు ఉన్నారు.

# టీడీపీ వర్సెస్ వైసీపీ : ...అక్కడ ముందే హీట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ కాంగ్రెస్ నుంచి రెండు సార్లు గెలిచి ఒకసారి మంత్రి కూడా అయిన సాకే శైలజానాథ్ పీసీసీ చీఫ్ గా కూడా పనిచేశారు. ఆయన 2024 ఎన్నికల తరువాత వైసీపీలో చేరిపోయారు. దాంతో ఆయన సొంత సీటు శింగనమలను జగన్ ఇంచార్జిగా చేశారు. దాంతో అక్కడ రాజకీయ వేడిని ముందే పుట్టిస్తున్నారు ఈ సీనియర్ నేత. ఎన్నికలు చూస్తే ఇంకా మూడేళ్ళకు పై దాటి ఉన్నాయి. అయినా సరే తనదైన స్టైల్ లో పొలిటికల్ బ్యాటింగ్ ని స్టార్ట్ చేశారు. అక్కడ తొలిసారి గెలిచిన టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణితో ఢీ కొడుతూ పార్టీ పట్టుని పెంచే పనిలో పడ్డారు.

**వైసీపీకి బలం :**

రాయలసీమలో వైసీపీకి బలం ఉంది. అయితే అనంతపురం జిల్లాలో టీడీపీ చాలా సీట్లలో గట్టిగానే ఉంది. అందులో శింగనమలలో కూడా టీడీపీ జెండా బాగానే ఎగుతోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని కాదని ట్రక్ డ్రైవర్ గా ఉన్న వీరాంజనేయులుకి టికెట్ ఇచ్చింది. ఆయన మంచి అభ్యర్ధి అయినా అంగబలం అర్ధ బలం సరిపోలేదు. ఇక ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా ప్రతిపక్షంలో పార్టీని నడిపించలేకపోయారని చెప్పుకున్నారు. అదే సమయంలో శైలజానాథ్ కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి రావడంతో ఆయనకు ఈ సీటు ఇచ్చారు. ఇక ఎన్నికలు ఎంతో దూరంలో ఉన్నా ఈ సీనియర్ నాయకుడు జోరు పెంచుతున్నారు.

**పోటా పోటీ గా :**

ఇక శింగనమలలో పోటాపోటీగా రాజకీయం సాగుతోంది. అక్కడ అధికార పార్టీ ఎమ్మెల్యే బండారు శ్రావణి కూడా దూకుడుగానే ఉంటారు. పైగా సిట్టింగ్ ఎమ్మెల్యే కావడం యువ నాయకురాలు కావడంతో తన పాబల్యం పెంచుకునేందుకు చూస్తున్నారు. ఆమె ఒక వైపు ప్రభుత్వ కార్యక్రమాలను జనంలో ఉంచుతూ ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ అసలైన ప్రతిపక్ష పాత్రని శైలజానాథ్ పోషిస్తున్నారు. ఆయన తాజాగా అరటి గెలలను మెడలో వేసుకుని భారీ ర్యాలీని రైతులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లేదని చెబుతూ ఆయన కూటమి ప్రభుత్వం మీద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు

**జనరల్ కేటగిరి లోకి :**

అంతే కాదు ఏ ఇష్యూ అయినా జనంలో అంటున్నారు. దాంతో ఇక్కడ రాజకీయం చూస్తే హీటెక్కిపోతోంది. వచ్చే ఎన్నికల్లో శైలజానాథ్ కి టికెట్ వైసీపీ నుంచి ఖాయమని అంటున్నారు. మరి టీడీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేకి ఇస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ప్రస్తుతానికి శింగనమల రిజర్వుడు నియోజకవర్గం గా ఉంది. రేపటి రోజున పునర్ విభజన జరిగితే జనరల్ కేటగిరి లోకి వెళ్తుంది అని అంటున్నారు. దాంతో 2029 ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారో కూడా తెలియదు. కానీ వైసీపీ టీడీపీల తీరు చూస్తే మాత్రం రేపో మాపో ఎన్నికలు అన్నట్లుగానే సీన్ ఉందని అంటున్నారు.

# మెస్సీ భారత పర్యటన వేళ.. రొనాల్డో చేసిన పని తెలిస్తే అవాక్కే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పుడంతా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) యుగం..! మూడేళ్ల కిందట మొదలైన ఈ ప్రభంజన ఎటుపోతుందో తెలియనంత వేగంగా దూసుకెళ్తోంది..! ఏఐ మనిషి జీవితంలో భాగం అవుతుందా? మనిషినే డామినేట్ చేస్తుందా? అనే చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ఏఐలోకి దూసుకొచ్చింది పర్ ప్లెక్సిటీ. భారతీయుడైన అరవింద్ శ్రీనివాస్ స్థాపించిన ఈ సంస్థ సంచలనాలు నమోదు చేస్తోంది. ఏఐలో పెద్దన్న అయిన చాట్ జీపీటీని మించి పోతోందనే విశ్లేషణలు వస్తున్నాయి. దీనిని ఏఐలో ఆన్సర్ ఇంజన్ గానూ అభివర్ణిస్తున్నారు. ప్రశ్నించడమే ఆలస్యం.. జవాబే కాకుండా దానికి సంబంధించిన ఆధారాలనూ సమకురూస్తూ విశేష ఆదరణ చూరగొంటోంది. సందర్భాన్ని కూడా సమగ్రంగా విశ్లేషించడం పర్ ప్లెక్సిటీని ప్రత్యేకంగా నిలుపుతోంది.

**పోటీని తట్టుకుని.. మేటిగా ఎదిగి..**

ఓపెన్ ఏఐ శకంలో ఎంత గొప్పగా ఉన్నా పోటీని తట్టుకోవడం కష్టంగా మారింది. కానీ, పర్ ప్లెక్సిటీ దీనినీ అధిగమించింది. ఓవైపు ఏఐకి మదర్ లాంటి చాట్ జీపీటీని ప్రఖ్యాత సంస్థ గూగుల్ కు చెందిన జెమినైని ఢీకొంటూ భారతీయుడు అరవింద్ శ్రీనివాస్ నెలకొల్పిన పర్ ప్లెక్సిటీ దూసుకెళ్తోంది. టెక్నాలజీలో పారదర్శకత, స్పష్టతతో యూజర్లను ఆకట్టుకుంటోంది. దీని మోడళ్లు కూడా ఈ విధంగా ప్రత్యేకంగా ఉంటున్నాయి.

**రొనాల్డోనే కట్టిపడేసి..**

క్రిస్టియానో రొనాల్డో.. ఫుట్ బాల్ ప్రపంచంలోనే కాదు.. క్రీడా ప్రపంచంలోనే పరిచయం అక్కర్లేని పేరు. ఇలాంటి సంస్థలో ఈ ఫుట్ బాల్ దిగ్గజం, పోర్చుగల్ కు చెందిన రొనాల్డో పెట్టుబడి పెట్టారు. ఓవైపు అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం, ఆ జట్టు కెప్టెన్ మెస్సీ భారత పర్యటనకు వస్తున్న వేళనే ఇది చోటు చేసుకోవడం గమనార్హం. ఓ భారతీయుడి సంస్థలో ఎక్కడో పోర్చుగల్ కు చెందిన రొనాల్డో పెట్టుబడి పెట్టిన ఈ పరిణామం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో పర్ ప్లెక్సిటీ తన రీచ్ ను ప్రపంచ స్థాయికి విస్తరించుకునే అవకాశం మరింత దగ్గరైంది.


**ఏఐ ఇండస్ట్రీలో చర్చ...**

ప్రపంచ ప్రసిద్ధ ఫుట్ బాలర్ ఒకరు.. చాట్ జీపీటీ, గూగుల్ జెమినైలను కాదని పర్ ప్లెక్సిటీ వంటి సంస్థలో పెట్టుబడి పెట్టడం ఇప్పుడు ఏఐ ఇండస్ట్రీలో చర్చగా మారింది. కోట్లాది మంది అభిమానులున్న రొనాల్డో తీసుకున్న నిర్ణయం ఏఐ ఇండస్ట్రీలో అతడి మొదటి అడుగు కూడా కావడం విశేషం. 25 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ఉన్న రొనాల్డో ఇప్పటికే ఎన్నో పెట్టబడులు పెట్టి ఉండొచ్చు.. కానీ, ఒక టెక్ కంపెనీలో పెట్టుబడి పెట్టడం అనేది అది కూడా భారతీయుడి కంపెనీలోనే కావడం మరింత సంచలనంగా మారింది. దీనిని ప్రొజెక్టివ్ మూవ్ అని నిపుణులు విశ్లేషిస్తుండగా, గొప్పదనాన్ని అందుకోవాలంటే ప్రతి రోజూ కొత్త ప్రశ్నలు అడగాలి. పర్ ప్లెక్సిటీలో భాగస్వామ్యం నాకు గర్వకారణం. ప్రపంచ యాంగ్జయిటీని పెంచేందుకు ప్రయత్నిస్తా.. అని రొనాల్డో స్పందించాడు.

**అరవింద్ స్పంద నిది..**

తన సంస్థలో రొనాల్డో పెట్టుబడిని పర్ ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్ స్వాగతించారు. సోషల్ మీడియాలో భావోద్వేగ నోట్ పెట్టారు. ఇది తమకు దక్కిన గౌరవం అని అభివర్ణించారు. నిరంతరం కొత్తదనాన్ని వెదికే రొనాల్డో తమకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. తమది ఎలైట్ కొలాబరేషన్ అని తెలిపారు. -ఫుట్ బాల్ లో చిరకాల ప్రత్యర్థి అయిన మెస్సీ భారత పర్యటనకు వస్తున్న సమయంలోనే భారతీయుడి సంస్థలో పెట్టుబడి పెట్టి రొనాల్డో ఇక్కడా తాను అతడితో పోటీ పడతానని పరోక్షంగా చాటిచెప్పాడు.

# 95 ఏళ్ల పడిలో సర్పంచ్ గా నామినేషన్..



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి నాయకుడు యువత రాజకీయాల్లోకి రావాలని స్పీచులు దంచికొడతాడు. యువత పూనుకుంటే దేశాన్ని, ప్రపంచాన్ని మార్చవచ్చని చెప్తారు. కానీ నేడు యువత మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాలకు దూరం కాకున్నా.. ముందుండి నడిపించేందుకు జంకుతున్నారు.. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో కొందరు వృద్ధాప్యంలో కూడా ప్రజల్లోకి వస్తున్నారు. అలాంటి వ్యక్తే రామచంద్రారెడ్డి. అటు యువత లేక.. ఇటు నాలాంటి అనుభవం ఉన్న వ్యక్తి లేక ప్రజలకు మంచి పాలన ఎలా అందుతుంది అనుకున్నాడో ఏమో.. 95వ పడిలో రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. ఇప్పుడు సర్పంచ్ బరిలో నిలిచారు. కొడుకుతో కలిసి గ్రామంలో జోరుగా ప్రచారం కూడా చేస్తున్నాడు.

**సేవకు కట్టుబడిన కుటుంబం..**

గ్రామాల్లో రాజకీయ నాయకుల పేరు వినిపిస్తే 'అది కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే' అనే మాట ఎక్కువగా వినిపిస్తుంది. ఈ వ్యాఖ్యల్లో వాస్తవం ఉన్నప్పటికీ, కొన్ని అరుదైన మినహాయింపులు మన ముందుకు వస్తాయి. సూర్యాపేట బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి 95 ఏళ్ల రామచంద్రా రెడ్డి అలాంటి మినహాయింపుల జాబితాలో నిలిచే వ్యక్తి. ఆయన కథ, కేవలం ఒక నాయకుడి కథ కాదు. అది ఒక విలువ, నిబద్ధత, రాజకీయ పట్ల అంకితభావం పాఠం.

సాధారణంగా 70 ఏళ్లు దాటితే శారీరకపరంగా ఇబ్బందులు ఎదురవుతాయి. 80 దాటితే ఇంట్లో విశ్రాంతి తీసుకోమని కుటుంబ సభ్యులే ఒత్తిడి చేస్తారు. కానీ 95 సంవత్సరాల వయసులోనూ దేన్నీ లెక్కచేయకుండా, గ్రామాల మధ్యలో తిరుగుతూ పార్టీ పతాకాన్ని ఎగురవేస్తే.. అది కేవలం 'పార్టీ భక్తి' కాదు, ఒక వ్యక్తి జీవితకాల విశ్వాసం.

**ఆకట్టుకుంటున్న ఆయన స్పీచ్..**

నాగార్‌కర్నూల్ ప్రాంతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొనడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. 95 ఏళ్ల వృద్ధుడు మైక్రోఫోన్ పట్టుకొని ప్రజలతో మాట్లాడుతూ కనిపించగానే, ఆ సభలో ఉండే ప్రతి ఒక్కరూ ఒక క్షణం ఆగిపోయారు. ఈ వయసులోనూ స్వేచ్ఛగా మాట్లాడే ఉత్సాహం, గ్రామస్తులతో మమేకం అయ్యే తీరు. ఇవి రాజకీయాల్లో కనిపించని విలువలు. ఎన్నికల ప్రచారమంటే 12%-%14 గంటలు పరోక్షంగా ప్రయాణాలు, సమావేశాలు, ఇంటింటి వద్ద ప్రచారం ఇవి శారీరకంగా, మానసికంగా కూడా ఒత్తిడి కలిగించే కార్యక్రమాలు. సాధారణ వ్యక్తికి కూడా ఇది కష్టమే. కానీ 95 ఏళ్ల నేత ఆ పని చేస్తే, అది తరం మధ్య వ్యత్యాసాన్ని చెరిపేసే గీత అవుతుంది. ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే.. రాజకీయాలు ఒక కుటుంబ వారసత్వంగా వచ్చినప్పటికీ, రామచంద్ర రెడ్డి పాత్ర దాన్ని 'పొలిటికల్ డ్యూటీ' నుండి 'సామాజిక బాధ్యత' స్థాయికి తీసుకెళ్లింది.

**ఇంకా చురుకుగా తిరుగుతూ..**

అయన కుటుంబం మొత్తం రాజకీయాలపై ఒక పునాది వేసుకున్నట్లే కనిపిస్తున్నా, రామచంద్ర రెడ్డి పాల్గొనడం ప్రజల్లో ఒక విశ్వాసాన్ని పెంచింది. 'వారిని నమ్మితే తప్పు ఉండదు' అనే భావన గ్రామాల్లో కనిపిస్తోంది. పార్టీని బలపర్చడమే ఆయన లక్ష్యం కాదు.. తరాల మధ్య విలువలు ఎలా కొనసాగాలో చూపించడం కూడా ఆయన సంకల్పం. రాజకీయాలు కేవలం అధికార సాధనమే కాదు. సమాజానికి సేవ అనే ఆయన ఇచ్చిన సందేశం యువతలో కూడా చర్చకు వస్తోంది. 95 ఏళ్ల వయసులో ప్రచారం చేయడం ఒక చిన్న విషయం కాదు. అది ఒక నాయకుడి మనోబలం, నిబద్ధత, విలువలపై అచంచల ధృఢత. ఎక్కడో కుర్చీలో కూర్చొని విశ్రాంతి తీసుకునే వయసులోనూ, ప్రజల్లో తిరిగి పార్టీ కోసం పనిచేయడం. ఇది రాజకీయ ప్రపంచంలో కనిపించని గొప్ప విలువ. ఈ యుగంలో నాయకులంటే ఫొటోలు, ప్రచారం, హడావుడే ఎక్కువ. కానీ రామచంద్ర రెడ్డి చూపిస్తున్న మార్గంలో ప్రతి నాయకుడు నడవాలి. సేవాభావం, పట్టుదల, నిజాయితీ అన్న పాఠాన్ని మరోసారి గుర్తు చేసింది. రాజకీయాలు ఎంత మారినా, కొన్ని విలువలు మాత్రం మారకూడదు. 95 ఏళ్ల రామచంద్ర రెడ్డి ఆ విలువలకు జీవం పోసే నాయకుడు.

# దృష్టి పాత వెండిపై.. ఒకే రోజులో 100 టన్నులు.. కారణం?



**హైదరాబాద్ పెన్ పవర్:** రోజురోజుకీ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్కోసారి ధరల్లో తగ్గుదల కనిపించినప్పటికీ అవి కేవలం రూ.100, రూ.1000 మించి తక్కువగా ఉండడం లేదు. ధరలు పెరిగితే మాత్రం రూ.2000, రూ.3 వేలు పెరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు పాత వెండిపై అందరి దృష్టి పడింది అనే విషయం స్పష్టమవుతోంది. తాజాగా ఇండియన్ బులియన్ , జ్యువెల్లర్స్ అసోసియేషన్ అంచనా ప్రకారం.. కేవలం ఒక వారంలోనే దాదాపు 100 టన్నుల పాత వెండి అమ్ముడు అయినట్టు తెలుస్తోంది.

అయితే దేశీయ మార్కెట్లో ఒక నెలలో దాదాపు 10 నుండి 15 టన్నుల వెండి మాత్రమే అమ్ముతారు. కానీ ఒక వారంలో దాదాపు 100 టన్నుల వెండి అమ్మకానికి రావడంతో చాలామంది ఆశ్చర్యపోయారు. %×దీజీూ% రిటైల్ డేటా ప్రకారం.. బుధవారం కిలో గ్రాముకు రూ.1,78,684 రికార్డు స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ధరల కారణంగా వెండి సరఫరాలో అకస్మాత్తుగా పెరుగుదల ఏర్పడింది. గురువారం ధరలు రూ.1,75,730కి కొద్దిగా తగ్గినప్పటికీ ఈ ధర ఇటీవల కనిష్ట స్థాయిల కంటే దాదాపు 20% ఎక్కువగా ఉంది.

పండుగల సమయంలో పెరుగుతున్న గృహ అవసరాలతో పాటు లాభాల స్వీకరణ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఐబీజేఏ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా అన్నారు. పెళ్లిళ్ల సీజన్, వింటర్ సీజన్లో వెకేషన్ లకి వెళ్లడం కోసం డబ్బు కావాలి. అందుకే తమ దగ్గర ఉన్న పాత వెండిని ఎక్కువ ధరకు అమ్మేస్తున్నారు. మార్కెట్లో అమ్మే ఈ పాత వెండిలో ఎక్కువ శాతం ఆభరణాలు, ఇంట్లోని పాత వస్తువులే అని తెలుస్తుంది. దీపావళి, ధంతెరాస్ సమయంలో కిలో వెండి రూ.1.75 లక్షలకు చేరగా.. ఆ తర్వాతరూ.1.45 లక్షలకు పడిపోయింది. ఈ మధ్య కాలంలో ధరలు మళ్ళీ పెరుగుతున్నాయి.

అయితే ఎక్కువ ధర ఉన్నప్పుడు అమ్మేసి లాభాలు పొందుదాం అని వెండి నిల్వ ఉన్నవారు ఆలోచన చేస్తున్నారు. అందుకే పాత వెండిని అమ్మేస్తున్నారు. అలాగే ఈ ఏడాది వెండి ఒక స్టార్ పెర్ఫార్మర్ గా మారింది. 2024లో వెండి కిలోకి రూ.86,005 నుండి ఇప్పుడు రెట్టింపు కంటే ఎక్కువగా ఉంది. అదే సమయంలో బంగారం కూడా దాదాపు 60 శాతం పెరిగింది.ధరలు ఈ రేంజ్ లో పెరగడం వల్ల చాలామంది ఎక్కువ ధరకు అమ్మాలని కోరుకుంటున్నారు. అంతేకాదు వెండి కిలో కు 2 లక్షల మైలురాయిని చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇక 2026 మొదటి త్రైమాసికంలో వెండి కిలోకి 2 లక్షలకు ,

వచ్చే ఏడాది చివరి నాటికి రూ.2.4 లక్షలకు చేరుకుంటుందని మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లో కమోడిటీస్ రీసెర్చ్ హెడ్ నవీన్ తో అంచనా వేశారు. అయితే బంగారం తవ్వకాల్లో భాగంగా వెండిని ఉత్పత్తి చేస్తూ ఉంటారు. వెండి ఉత్పత్తి నేరుగా జరగడం చాలా తక్కువ. అంతేకాకుండా జింక్ , మైనింగ్,సీసం వంటి తవ్వకాల్లో కూడా ఉప ఉత్పత్తిగా వెండి ఉత్పత్తి చేయబడుతుంది.2025 నాటికి వెలికి తీసిన వెండి మొత్తం 813 మిలియన్ ఔన్స్ లు మాత్రమే. అలాగే పెరూ, ఇండోనేషియాలో వెండి ఉత్పత్తి తక్కువగా ఉండగా.. రష్యా, మెక్సికోలో వెండి ఉత్పత్తి ఎక్కువగా ఉంది. అంతర్జాతీయంగా చూసుకుంటే పాత వెండితో కలిసి 1.022 బిలియన్ ఔన్స్ ల వెండి అందుబాటులో ఉండగా.. గిరాకీ 1.117 బిలియన్ ఔన్స్ లు ఉండవచ్చునని మార్కెట్ వర్గాలు అంచనా వేశారు.

# సీఎం రేవంత్ తో సల్మాన్ ఖాన్.. ఏంటి కథ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి క్రీడలు, యువతను ప్రోత్సహించడంలో ముందుంటున్నాడు. గత ప్రభుత్వాలకు భిన్నంగా యువతకు పెద్దపీట వేస్తున్నాడు. నూతన క్రీడలకు మద్దతు తెలుపడంలో ఎప్పుడూ ముందుంటున్నాడు. పౌర కార్యక్రమాలలో ఆయన చురుకైన భాగస్వామ్యం.. ప్రజలతో మమేకం అయ్యే తీరు మరోసారి ప్రత్యేకంగా కనిపిస్తోంది.తాజాగా ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని గచ్చి బౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ సీజన్ 2 ఘనంగా ప్రారంభమైంది. సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీజన్ 2ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సూపర్ క్రాస్ రేసింగ్ లోని థ్రిల్, ఎనర్జీని కళ్లారా చూసి ఫిదా అయ్యారు.ఈ వేడుకలో అత్యంత ఆసక్తికర అంశం ఏంటంటే.. సీఎం రేవంత్ రెడ్డితోపాటు బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కూడా పాల్గొన్నారు. ఈ కలయిక సినీ, రాజకీయ, క్రీడా ప్రేమికులకు కనువిందు చేసింది. ఈ ప్రారంభోత్సవ వేదికపై సీఎం రేవంత్, సల్మాన్ ఖాన్ తో కలిసి కనిపించడం.. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడం.. కరచాలనం చేసుకోవడం.. కాసేపు సరదాగా సంభించుకోవడం ఈవెంట్ కే హైలెట్ గా నిలిచింది.సీఎం రేవంత్, సల్మాన్ ఖాన్ ఒకే ఫ్రేమ్ లో కనిపించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. యువ క్రీడాకారులను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల రాష్ట్రంలో క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని.. యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు కూడా హాజరై సందడి చేశారు.

ఇక సీఎం రేవంత్, హీరో సల్మాన్ ఖాన్ ఒకే వేదికపై కనిపించి ఆహ్లాదంగా కనిపించడం వైరల్ అయ్యింది. ఆ ఫొటోలు, వీడియో విపరీతంగా సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. హైదరాబాద్ లో మోటార్ స్పోర్ట్స్ రంగం ప్రాముఖ్యతను ఈ ఈవెంట్ పెంచినట్లైంది.

# కోహ్లీ ఫామ్ పై గవాస్కర్ ఏమన్నాడంటే...

- విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడని గవాస్కర్ జోస్యం
- సౌతాఫ్రికాతో సిరీస్‌లో విరాట్ అద్భుత ఫామ్‌పై ప్రశంసలు
- 2027 ప్రపంచకప్ వరకు ఆడితే రికార్డు సాధ్యమన్న గవాస్కర్
- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు విరామంపై ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్ ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు"

అని గవాస్కర్ తెలిపాడు."2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాం డ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరి కింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.


# కోహ్లీ ఫామ్ పై గవాస్కర్ ఏమన్నాడంటే...!

- విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడని గవాస్కర్ జోస్యం
- సౌతాఫ్రికాతో సిరీస్‌లో విరాట్ అద్భుత ఫామ్‌పై ప్రశంసలు
- 2027 ప్రపంచకప్ వరకు ఆడితే రికార్డు సాధ్యమన్న గవాస్కర్
- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు విరామంపై ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు."2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు





ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.

# కోహ్లీ ఫామ్ పై గవాస్కర్ ఏమన్నాడంటే...!





- విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడని గవాస్కర్ జోస్యం
- సౌతాఫ్రికాతో సిరీస్‌లో విరాట్ అద్భుత ఫామ్‌పై ప్రశంసలు
- 2027 ప్రపంచకప్ వరకు ఆడితే రికార్డు సాధ్యమన్న గవాస్కర్
- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు విరామంపై ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు. "2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.


# రవితేజ హీరోయిన్స్.. ఇది అబ్జర్వ్ చేశారా?

టాలీవుడ్ సీనియర్ హీరో, మాస్ మహారాజా రవితేజ గురించి అందరికీ తెలిసిందే. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తుంటారు. ఎప్పుడూ బిజీగానే గడుపుతుంటారు. ఒక సినిమా సెట్స్ పై ఉండగానే మరో మూవీ స్టార్ట్ చేస్తుంటారు. ఆ షూటింగ్ జరుగుతున్న టైమ్ లో కొత్త చిత్రాలకు చర్చలు జరుపుతుంటారు. కొంతకాలంగా ఇదే ధోరణిలో ముందుకువెళు తున్నారు.అయితే రవితేజ.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా.. విజయం అందుకోలేకపోతున్నారు. రీసెంట్ గా మాస్ జాతర మూవీతో థియేటర్స్ లోకి వచ్చారు. కానీ ఆ సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ కూడా కంప్లీట్ చేసుకోలేక చతికిలపడింది. ఇప్పుడు భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రాన్ని సంక్రాంతికి రెడీ చేస్తున్నారు.కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 14వ తేదీన రిలీజ్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ ను పూర్తి చేసిన రవితేజ.. తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించే పనిలో ఉన్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో మూవీకి ఇప్పటికే సైన్ చేయగా.. త్వరలోనే షూటింగ్ మొదలు కానుందని వినికిడి. అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయట. అదంతా పక్కన పెడితే.. ఇప్పుడు రవితేజ చిత్రాలకు సంబంధించి ఓ వార్త వైరల్ గా మారింది. అదేంటంటే.. రవితేజ సినిమాల్లో కొంతకాలంగా స్టార్ హీరోయిన్స్ మిస్ అవుతున్నారు! నమ్మడానికి కాస్త వింతగా ఉన్నా.. అందుకు కారణాలు కూడా ఉన్నా.. మాస్ మహారాజా నటించిన ఇటీవల చిత్రాల్లో నిజంగా ఒక్క స్టార్ హీరోయిన్ లేకపోవడం గమనార్హం.

భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో ఆషిక రంగనాథ్ తో పాటు డింపుల్ హయతి హీరోయిన్లుగా కనిపించనున్నారు. వాళ్ళిద్దరూ స్టార్ బ్యూటీస్ కాదు. ఆషికకు హిట్స్ లేకపోగా.. డింపుల్ కు ఏకంగా సినిమాలే లేవు. ఇప్పుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో ప్రియాంక భవాని శంకర్ ఫిమేల్ లీడ్ రోల్ పోషించనుంది. ఆమె క్రేజ్ కూడా అంతంత మాత్రమే.ఏదేమైనా రవితేజ ఐదారు ఏళ్లుగా ఒక్క స్టార్ హీరోయిన్ తో వర్క్ చేయలేదు. ఆయన సినిమాల్లో చేసిన తర్వాత శ్రీలీల, మీనాక్షి చౌదరి సహా పలువురు స్టార్ హోదా దక్కించుకున్నారు. రవితేజతో నటించినప్పుడు వారంతా నార్మల్ హీరోయిన్లే అని చెప్పాలి. అయితే బడ్జెట్ ల కారణంగానే హీరోయిన్ల విషయంలో మేకర్స్ రాజీ పడవలసి వస్తుందట. స్టార్ హీరోయిన్ ను తీసుకునే స్కోప్ ఉన్నా.. బడ్జెట్ వల్ల తప్పడం లేదని సమాచారం. ఏదేమైనా రవితేజ హిట్ కొడితే చాలు.. లెక్కలు మారుతాయి!!



చీరలో దేవదూతల సొగసు



ఈ లక్ష్మీ రాయ్ ఫోటోలు ఫ్యాషన్ ఎక్సలెన్స్‌తో నిండి ఉన్నాయి

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965